


# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆ ప్రాజెక్టుల్లో జల కళ..
సీఎం చంద్రబాబు రియాక్షన్




హైదరాబాద్ సంపుటి:04 సంచిక :341 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం- 12 - ఆగస్టు- 2025

# 'స్త్రీ శక్తి' స్కీమ్ ఫ్రీ బస్ మార్గదర్శకాలు ఇవే!

- ఏపీ మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' స్కీమ్ ప్రారంభిస్తోంది
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ప్రారంభం కానున్న ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం
- తాజాగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు
- రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల
- ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు ప్రభుత్వం వెల్లడి
- అంతరాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచితం వర్తించదు
- తిరుమల-తిరుపతి,ఆర్టీసీ నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం వర్తించదని ప్రభుత్వ స్పష్టం
- ఏపీఎస్‌ఆర్టీసీకి చెందిన ఇతన క్యాటగిరిలకు చెందిన సప్తగిరి ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు 'స్త్రీ శక్తి' పథకం వర్తించదు




అమరావతి : ఏపీ మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' స్కీమ్ ప్రారంభిస్తోంది. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చు. స్త్రీ శక్తి పథకాలన్ని ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జెండా ఊపి ప్రారంభించనుండగా ఆయా జిల్లాల్లో మంత్రులు ప్రారంభిస్తారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.'స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. - మిగతా 2 లో

# దాడులు దౌర్జన్యాలే.. వారి డీఎన్ఏ

- దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆరోపణలు చేశారు
- పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు హోం మంత్రి అనిత
- పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హోం మంత్రి ఆరోపించారు
- ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారమే పోలీసులు పోలింగ్ బూత్‌లను మారుస్తున్నారని తెలిపారు




దాడులు, దౌర్జన్యాలు, వినాశనాలు, అవినీతి వైసీపీ డీఎన్ఏలోనే ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమె సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో వైసీ పీకి ఓటమి భయం పట్టుకుందన్నారు. జగన్ ఓడిపోగానే ఆరోజు ఈవీఎంల తప్పు అని చెప్పాడని గుర్తు చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయనకు ఎలక్షన్ కమిషన్ ఏవిధంగా పని చేస్తుందనే విషయం సైతం క్లారిటీ లేదన్నారు. పులివెందులలో ఏదో జరుగుతుందని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలో జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నాయని తెలిపారు. విలువలు పాటించని జగన్ విలు వలు గురించి - మిగతా 2 లో

# ఏపీ లిక్కర్ స్కామ్

కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్




తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు
ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్
ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి
గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్
ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు

# బెట్టింగ్ యాప్స్ కేసు ఈడీ విచారణకు హాజరైన రానా

పారితోషికం, కమీషన్లపై నటుడిని ప్రశ్నిస్తున్న




అధికారులు
ఆగస్టు 11న ఈడీ విచారణకు హాజరుకావాలని సమన్లు , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు దగ్గుబాటి రానా హాజరయ్యారు
నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు

# లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

పుణెలో లోయలో పడిన భక్తుల పికప్ వాహనం
ఘటనాస్థలంలోనే ఏడుగురు మహిళలు మృతి
కుందేశ్వర్ శివాలయానికి వెళ్తుండగా జరిగిన ప్రమాదం
దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లిన వాహనం
ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు
దాదాపు 35 మందికి గాయాలు, పలువురి పరిస్థితి విషమం
మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటన




# ఈ ఏడాదిలోనే ఏపీలో నంది అవార్డులు

ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి
నిర్మాతలతో జరిగిన భేటీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు
సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సీఎం
సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు
చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. వెలగపూడి సెక్రటేరియట్ లోని రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో - మిగతా 2 లో

# 'దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం'

- పాక్ అణుబాంబు వ్యాఖ్యలపై భారత్ కౌంటర్
- అమెరికా అండతో అసలు రంగు చూపిస్తోన్న పాక్
- మునీర్ 'అణు బెదిరింపుల'పై భారత్ మండిపాటు
- పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది
- భవిష్యత్తులో భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ మునీర్ ప్రేలాపనలు
- సింధూ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు మేం ఎదురుచూస్తామని, ఆ తర్వాత వారు కట్టే ఆనకట్టలను 10 క్షిపణులతో పేల్చేస్తామని అన్నారు.
- ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం" - భారత విదేశాంగ శాఖ



అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై చేసిన అణు బెదిరింపులకు ఇండియా దీటుగా బదులిచ్చింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు పాకిస్థాన్? తన అసలు రంగు చూపిస్తోందని దుయ్యబట్టింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. దేశ భద్రత కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపింది."అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు చేయడం పాకిస్థాన్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టం అవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర ముఠాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, - మిగతా 2 లో

# రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు
భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామన్న ఇండియా కూటమి ఎంపీలు
పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయింపు
దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు




# సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి

- ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు
- డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామన్నారు
- అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు



తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమేనని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ - మిగతా 2 లో

## రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి మరో సంచలనం!




తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి
కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరుగుతున్నాయి
మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు
సోషల్ మీడియా జర్నలిస్ట్ లపై రేవంత్ ఫైర్ అయితే ఇది సరైన విధానం కాదని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు

# టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు ప్రభుత్వానికి చేరిన వివాదం

- వేతనాల పెంపు డిమాండ్‌తో సినీ కార్మికుల సమ్మె
- నిలిచిపోయిన తెలుగు సినిమా షూటింగులు
- రంగంలోకి దిగిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచన
- 30 శాతం పెంపు చిన్న సినిమాలకు భారమంటున్న నిర్మాతలు
- తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశం



తెలుగు చిత్ర పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు వివాదం తీవ్రరూపం దాల్చింది. షూటింగులు నిలిచిపోవడంతో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి - మిగతా 2 లో

# సంపాదకీయం

## తెలుగుజాతి వెలుగు రేఖ.. తుర్లపాటి



'అందరినీ ప్రేమించు! అందరినీ పలకరించు! మరల ఈ దారిన వస్తానో, రానో!' రాము, రాబోము. ఈ మహత్తర మానవ జీవిత సందేశాన్ని పాటించడమే మానవ జీవిత ప్రస్థానానికి సాఫల్యం. చివరగా ఒక మాట. నేను ఎప్పుడూ చెప్పే మాటే. 'జాతి, మత, కుల, వర్ణ, వర్గ, స్త్రీ, పురుష విభేదాలకు అతీతమైన, మానవుడు మానవునిపట్ల మానవుడుగా వ్యవహరించే మానవీయ వ్యవస్థ మన లక్ష్యం కావాలి' అని పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు తన 'నా కలం నా గళం' ఆటో బయోగ్రఫీలో రాసుకున్నారు. మహాత్మాగాంధీ ఆటోగ్రాఫ్ సంపాదించిన తుంటరి తుర్లపాటి... ఐరన్ లేడీ ఇందిరాగాంధీ ఇంటికొచ్చి పరామర్శించేంత గొప్ప వ్యక్తిత్వం... మా జాతిపితకు నోబెల్ ఎందుకివ్వరు అంటూ నిర్వాహకుల్ని నిలదీసిన తెగువ... ఆంధ్ర రాష్ట్ర అవతరణకు అమరజీవి, ఆంధ్రకేసరి త్యాగాలను రికార్డు చేసిన కలం... మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాజాజీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపిన మహా మేధావి.. బిల్ క్లింటన్‌నూ భారతదేశానికి ఉత్తరం ద్వారా రప్పించిన జనహితుడు. ఉత్తరాలతోనూ ఉద్యమాలను నడిపించిన సత్తా.. నిరసన తెలిపిన చాతుర్యం సొంతం చేసుకున్న తుర్లపాటి కుటుంబరావు తాను నడిచిన దారి నిండా మంచితనం, మానవత్వం మొక్కలు నాటుకుంటూ మహావృక్షాలుగా చేసి వార్తలలో వ్యక్తిగా.. బహుముఖ ప్రజ్ఞాశక్తిగా శాశ్వతత్వం సాధించారు. కలకాలం నిలిచే ఆయన కలం.. తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనించే ఆయన గళం ఒక చరిత్ర. ఏడు దశాబ్దాల పాటు నిర్విరామంగా పాత్రికేయునిగా కొనసాగిన తుర్లపాటి కుటుంబరావు తెలుగుజాతి వెలుగు రేఖ. 14 ఏళ్లకే రచనా వ్యాసంగంలోకి వచ్చి పాత్రికేయుడైన తుర్లపాటి కుటుంబరావు 1933 ఆగస్టు 10న సుందర రామారావు, శేషమాంబ దంపతులకు విజయవాడలో జన్మించారు. విద్యాభ్యాసం గన్నవరం, విజయవాడలలో కొనసాగించారు. నార్ల వేంకటేశ్వరరావు గారికి ఏకలవ్య శిష్యుడు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి 'ఆంధ్ర కేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వద్ద కార్యదర్శిగా పనిచేశారు. తుర్లపాటి వంటి ఘనాపాఠీని పరిచయం చేయడానికి భారీ కాన్వాస్ అవసరం. తెలుగు నేలపైనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అరుదైన వ్యక్తి.. ఒక దేశ ప్రధాని కుటుంబంతో నాలుగుతరాలుగా అనుబంధం కొనసాగడం అంటే మాటలా? జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ ఇలా నాలుగు తరాలు మారినా తరగని స్నేహబంధం ఏర్పడింది. ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, ఇప్పటి మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర నుంచి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వరకు, ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు నుంచి నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ 20 మంది ముఖ్యమంత్రులకు తలలో నాలుకలా వ్యవహరించినా, ఏ రాజకీయ పార్టీకి చెందని అజాతశత్రువు.నాటి ప్రధానమంత్రులు.. కేంద్రంలో కీలక నేతలైన ఇందిరాగాంధీ, మొరార్జీ దేశాయ్, రాజీవ్‌గాంధీ, జగ్జీవన్‌రామ్ లాంటి ఉద్దండుల ఇంగ్లీష్ ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించే ఒకే ఒక తెలుగు గళం తుర్లపాటి. ఒకసారి వేదిక ఎక్కి మాట్లాడితే మురిసిపోతాం.. స్వాతంత్ర్యం రాక ముందు నుంచీ, స్వర్ణోత్సవ కాలం ముందు వరకూ 20 వేల ఉపన్యాసాలు ఇచ్చిన 'ఉపన్యాస కేసరి' గురించి కొత్తగా మనం ఏం ఉపన్యసించగలం? 'వార్తల్లోని వ్యక్తి' అనే శీర్షికను తొలుత ఆంధ్రజ్యోతిలో తర్వాత వార్త దినపత్రికలో మొత్తం దాదాపు 50 సంవత్సరాలు కొనసాగించి రికార్డ్ నెలకొల్పారు. ఈ శీర్షిక ద్వారా వికీపీడియాను మించిన కచ్చితమైన సమాచారాన్ని అందించిన 'వార్తల్లోని వ్యక్తి' కుటుంబరావు. దాదాపు 6,000 మంది జీవితచరిత్రలు రాసి, చరిత్ర సృష్టించిన ఆటోబయోగ్రఫీస్ స్పెషలిస్ట్ మన తుర్లపాటి. పద్మశ్రీ అందుకున్న తొలి తెలుగు పాత్రికేయ ఎవరెస్ట్ శిఖరం కుటుంబరావు.. చివరికి సొంతిల్లు కూడా లేదు. మంచితనం, మానవత్వం, నిజాయితీ, నిబద్ధత.. వీటినే ఆయన తరతరాలకు తరగని ఆస్తిగా మురిసిపోయేవారు. పాత్రికేయుడిగా, అనువాదకుడిగా, జీవిత చరిత్రలు రచించిన రచయితగా, ఉపన్యాసకుడిగా, రాజకీయ నేతలకు కార్యదర్శిగా ఏ బాధ్యతనైనా తుర్లపాటి కుటుంబరావు మాత్రమే నిర్వర్తించగలరు అన్న బలమైన ముద్ర వేసుకోగలిగారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ కుటుంబంలో తుర్లపాటి ఇంటిపెద్ద వంటి వారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను స్థాపించి నటీనటులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించేవారు. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం 'నంది' అవార్డులు ప్రవేశపెట్టటానికి కుటుంబరావు ఇచ్చిన అవార్డులే ప్రేరణ. అక్కినేని నాగేశ్వరరావుకి 1957లో 'నటసామ్రాట్' బిరుదుని, హీరో కృష్ణకి 'సూపర్ స్టార్' బిరుదుని ఇచ్చింది కుటుంబరావే. నేషనల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మెంబర్‌గా, నంది అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా, 'జ్యోతిచిత్ర' ఎడిటర్‌గా, నేషనల్ ఫిల్మ్ అడ్వైజర్‌గా వివిధ హోదాలలో పనిచేశారు.తుర్లపాటి బహుముఖ ప్రతిభకు 'ఉపన్యాస కేసరి', 'దశ సహస్ర సభా కేసరి' అనే బిరుదులుబీ ఆంధ్రా యూనివర్సిటీ వారి 'కళా ప్రపూర్ణ', తొలి తెలుగు ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా 'నేషనల్ సిటిజన్స్' అవార్డ్, ముట్నూరి కృష్ణారావు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్, అమెరికన్ బయోగ్రాఫికల్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా 'ఇంటర్నేషనల్ మాన్ ఆఫ్ ద ఇయర్' అవార్డులు వరించాయి. 2002లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక 'పద్మశ్రీ' అందుకున్న ఏకైక తెలుగు జర్నలిస్ట్ తుర్లపాటి కుటుంబరావు కలం నుంచి జాలువారిన రచనలు కలకాలం నిలిచే ఉంటాయి. ఆయన గళం తెలుగు భాష ఉన్నంతవరకూ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. ఆయనకు జననమే కానీ మరణం లేదు. తుర్లపాటి జీవించు ప్రజల నాలుకల యందు.. తుర్లపాటి కుటుంబరావు జీవితచరిత్ర భావితరాలకు అందేలా పునర్ముద్రించాలని, ఆయన పేరుతో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు ఇవ్వాలని ఒక జర్నలిస్టుగా ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వాన్ని వినమ్రంగా కోరుతున్నాను.

## ఫ్రీ బస్.. మార్గదర్శకాలు ఇవే

**మొదటిపేజీ తరువాయి** – కాగా ఏపీఎస్ఆర్టీసీలో ఉన్న 5 కేటగిరీలకు చెందిన బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వాటిల్లో పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పించారు. మహిళలతో పాటు బాలికలు, ట్రాన్స్ జెండర్లు కూడా తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.అదే సమయంలో తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో మాత్రం ఉచిత ప్రయాణం వర్తించదు. ఐదు కేటగిరీల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్టు చెప్పింది. ఇక ఏపీఎస్ఆర్టీసీకి చెందిన ఇతన క్యాటగిరిలకు చెందిన సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు 'స్త్రీ శక్తి' పథకం వర్తించదు.ఇక 'స్త్రీ శక్తి' పథకం ఈ నెల 15 నుంచి అమల్లోకి రానుండడంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉంది. దీంతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. అన్ని బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్... కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్




**మొదటిపేజీ తరు వాయి** – ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది.ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు.లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# దాడులు దౌర్జన్యాలే.. వారి డీఎన్ఏ

**మొదటిపేజీ తరువాయి** – మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో పులివెందులలో ఎప్పుడు ఏకగ్రీవంగా జరిగేవి, ప్రశాంతంగా జరగకుండా గతంలో భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారని, ఈనాడు ప్రజాస్వామ్య బద్ధంగా ఉప ఎన్నికలు జరుగు తున్నా యని తెలిపారు. తల్లి, చెల్లి ఆస్తుల కోసం కోర్టుకెక్కిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. పులివెందులలో ఓడిపోతామనే భయంతో నిందలు వేస్తున్నారన్నారు. హెల్ప్ డెస్క్, ఓటర్లకి వెహికల్స్ ఉంచడం, పోలీస్ బందోబస్త్ నిర్వహించటం జరుగుతుందన్నారు.పులివెందుల ఎలక్షన్‌లో అవినాశ్‌రెడ్డి, జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పచ్చ కామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తున్న మాదిరి జగన్‌కి అలాగే కనిపిస్తాయని అన్నారు. ఒక్క పులివెందులలోనే 11నామినేషన్లు వచ్చాయని తెలిపారు. ఎక్కడ అవకతవకలు జరగకుండా ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఉప ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలిపారు.



దొంగ ఓట్ల ను తెచ్చేది, ఓటర్లును బయటపెట్టేది, రీసైక్లింగ్ కు పాల్పడేది

వైసీపీ.. అని అన్నారు. ఎక్క డా ఎటువంటి అవకత వకలు జరగకుండా ఉండటానికి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారమే పోలీసులు పోలింగ్ బూత్‌లను మారుస్తున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎన్నిక ల సమయంలో 10వ తరగతి విద్యార్థులతో ఓట్లు వేయించిన ఘన త గత ప్రభుత్వానిదేనన్నారు. రాఖీ పండగ రోజు వైసీపీ అధినేతకు కనీసం ఒక్క చెల్లి సైతం రాఖీ కట్టలేదు ఎందుకని పేర్కొన్నారు. సీఎంగా పనిచేసిన జగన్ కు , ఎంపీగా పని చేసిన అవినాశ్ కు ఎన్నికల సంఘం విధులు తెలియదా అని ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో నామినేషన్లను సైతం వేయకుండా అడ్డుకుని చించి వేసిన చరిత్ర వారిదన్నారు. తమ ప్రభుత్వం లో పులివెందులలో తొలిసారి 11 నామినేషన్లు పడ్డా యంటే కూటమి ప్రభుత్వం ఎంత పార దర్శకంగా ఉందో అర్థం అవుతుందని తెలిపారు. పులివెందులలో వైసీపీ ఓడి పోతుంది కాబట్టి అంత హడావుడి చేస్తోందన్నారు.

# ఈ ఏడాదిలోనే ఏపీలో నంది అవార్డులు

**మొదటిపేజీ తరువాయి** – రూపొందించిన డాక్యుమెంట్ ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్ కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిని మా షూటింగ్ లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సీఎం, డిప్యూటీ సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభు త్వం తరఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు.చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటుకు చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నంది అవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమా వేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సీఎం, డిప్యూటీ సీఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏ రకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈ అంశంపై తగు నిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన

# లోయలో పడిన భక్తుల వాహనం.. ఏడుగురి మృతి

**మొదటిపేజీ తరువాయి** – మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళ్తున్న ఒక పికప్ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడటంతో ఏడుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో చిన్నారులతో సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. పుణె జిల్లాలోని ఖేడ్ తాలూకా పరిధిలో ఉన్న పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు భక్తులు కుందేశ్వర్ శివాలయంలో దర్శనం కోసం పికప్ ట్రక్కులో బయలుదేరారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా వాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. అనంతరం దాదాపు 25 నుంచి 30 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఏడుగురు మహిళా భక్తులు దుర్మరణం పాలయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సేవల బృందాలు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను పైత్‌లోని గ్రామీణ ఆసుపత్రితో పాటు సమీపంలోని ఇతర వైద్యశాలలకు తరలించాయి. ఈ ప్రమాదంలో సుమారు 25 నుంచి 35 మంది వరకు గాయపడినట్లు పింప్రి-చించ్‌వాడ్ డీసీపీ శివాజీ పవార్ తెలిపారు. గాయపడిన వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని ఆయన వివరించారు.

### ప్రధాని మోదీ దిగ్భ్రాంతి, పరిహారం ప్రకటన

పుణె ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై ఖేడ్ పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# 'దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం'

**మొదటిపేజీ తరువాయి** – ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం"అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా ఈ వ్యాఖ్యలపై స్పందించాయి. "పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాకిస్థాన్?లో ప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే" అని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్, భారత్‌పై మరోసారి నోరుపారేసుకున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలు చేశారు. సింధూ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు మేం ఎదురుచూస్తామని, ఆ తర్వాత వారు కట్టే ఆనకట్టలను 10 క్షిపణులతో పేల్చేస్తామని అన్నారు.కాగా మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ ఇచ్చిన విందులో పాక్ ఆర్మీ చీఫ్ పాల్గొన్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడికి నోబెల్ బహుమతి ఇవ్వాలని అధికారికంగా ప్రతిపాదన చేశారు. అనంతరం తాజాగా భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అమెరికాలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, పాక్ తదుపరి అధ్యక్ష పదవి రేసులో మునీర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

## బెట్టింగ్ యాప్స్ కేసు ఈడీ విచారణకు హాజరైన రానా

**మొదటిపేజీ తరువాయి** – సినీ నటుడు రానా దగ్గుబాటి సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు రావాలని ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై నటుడిని అధికారులు ప్రశ్నిస్తున్నారు.బెట్టింగ్ యాప్ కేసులో గతంలో విచారణకు రావాలని ఈడీ నోటీసులు ఇచ్చినప్పటికీ ముందస్తు బిజీ షెడ్యూల్ కారణంగా రానా కొంత సమయం కోరారు. ఇందుకు దర్యాప్తు సంస్థ అంగీకరించి, ఆగస్టు 11న హాజరుకావాలని సమన్లు ఇచ్చింది. దాంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ఇప్పటికే ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్‌ను 6 గంటలు, విజయ్ దేవరకొండను 4 గంటల పాటు విచారించారు. ఇక ఈ నెల 13న విచారణకు రావాలని మంచు లక్ష్మీకి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

**మొదటిపేజీ తరువాయి** – పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి



**మొదటిపేజీ తరువాయి** – పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు.గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

## టాలీవుడ్‌లో ఆగిన సినిమా షూటింగులు.. ప్రభుత్వానికి చేరిన వివాదం

**మొదటిపేజీ తరువాయి** – ఈ విషయంపై దృష్టి సారించి, నిర్మాతల ప్రతినిధులతో చర్చలు జరిపారు.తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌తో సమ్మెకు దిగడంతో గత కొన్ని రోజులుగా సినిమా చిత్రీకరణలు పూర్తిగా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత జెమిని కిరణ్, సుప్రియ, రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి రవి గుప్తా తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. సమ్మెకు దారితీసిన పరిస్థితులను, పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు మంత్రికి వివరించారు. కార్మికుల జీవన వ్యయాన్ని అర్థం చేసుకున్నామని, అయితే చర్చల ద్వారా సహేతుకమైన పరిష్కారం కనుగొనాలని మంత్రి సూచించారు.జీవన వ్యయం పెరిగినందున తమ వేతనాలను 30 శాతం పెంచాలని ఫెడరేషన్ డిమాండ్ చేస్తుండగా, ఈ ప్రతిపాదన చిన్న, మధ్య తరహా చిత్రాలకు తీవ్ర భారంగా మారుతుందని నిర్మాతలు వాదిస్తున్నారు. థియేటర్లకు ప్రేక్షకుల రాక తగ్గడం, ఓటీటీ డీల్స్ బలహీనపడటం వంటి కారణాలను వారు ముందుకు తెస్తున్నారు. ప్రస్తుతం ఇరు పక్షాల మధ్య చర్చలు కొనసాగుతుండటంతో, ఈ సమ్మెకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

## రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి మరో సంచలనం!



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు పార్టీలో రోజు రోజుకీ పెరు గుతున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేల తీరు పైన పార్టీ నాయకత్వం ఆగ్రహం గా ఉంది. మంత్రి పదవి ఆశించి భంగపడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి పరోక్ష వ్యాఖ్యలు చేసారు. తాజాగా ఈ అంశం పైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి స్పందించారు. ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరే సమయంలో పార్టీ నాయకత్వం ఆయన కు మంత్రి పదవి పైన హామీ ఇచ్చింది. కొద్ది నెలల క్రితం జరిగిన మంత్రివర్గ విస్తరణలో అవకాశం దక్కలేదు. ఆ తరువాత నుంచి రాజగోపాల్ రెడ్డి తనకు ఇచ్చిన మంత్రి పదవి హామీ.. విస్మరణ గురించి ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ పైనా పరోక్ష వ్యాఖ్యలు కొనసాగిస్తున్నారు.మరో పదేళ్లు తానే సీఎం అంటూ రేవంత్ ఓ సమావేశంలో వ్యాఖ్యానించగా.. కాంగ్రెస్ లో ఇది కూదరదంటూ కౌంటర్ ఇచ్చారు. సోషల్ మీడియా జర్నలిస్ట్ లపై రేవంత్ ఫైర్ అయితే.. ఇది సరైన విధానం కాదని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఇక.. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి ఒక ఇంటర్వ్యూలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పైన స్పందించారు. దీనికి రాజగోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. "కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు. నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నాను.." అంటూ చేసిన ట్వీట్ ఇప్పుడు పార్టీ శ్రేణుల్లో వైరల్ గా మారుతోంది. అటు రాజగోపాల్ రెడ్డి తో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి సంప్రదింపు లు చేస్తున్నారు. దీంతో.. రాజగోపాల్ రెడ్డి పైన ఎలాంటి నిర్ణయం వస్తుందనేది ఉత్కంఠగా మారుతోంది.

# భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మాదాసు లక్ష్మణ్ కు సన్మానం





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రానికి చెందిన కవి రచయిత మాదాసు లక్ష్మణ్ గౌడ్ ను భవాని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని కూకట్ పల్లి పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన భవన్ లో ఘనంగా సన్మానించారు.వైరాగ్యం ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కవితా సంకలనాన్ని తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా అందులో వ్రాసిన కవులచే కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పుస్తకావిష్కరణ జరిగింది కవులందరికి సన్మానించగా అందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం వాస్తవ్యులు లక్ష్మణ్ గౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈకవిసమ్మేళనంపుస్తకావిష్కరణవైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా విశిష్టకవి విశ్లేషకుడు నటుడు రచయిత సినీ గేయ రచయిత అయినా సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్లో ఘనంగా బోనాల ఉత్సవాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి..



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కాప్రా డివిజన్లో కందిగూడా నిర్మల్ నగర్ బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రా డివిజన్ లోని కందిగూడ లోని నల్లపోచమ్మ ఆలయం, నిర్మల్ నగర్ లో మహంకాళీ ఆలయం, వల్లువల్ నగర్ లో కనక దుర్గ ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల కమిటీ సభ్యులు మందుముల పరమేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక, హైదరాబాద్ లో బోనాల ఉత్సవాలు నెలరోజుల పాటు వారవారం ప్రాంతాల వారిగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు కాప్రా డివిజన్ లోని కందిగూడ, నిర్మల్ నగర్, వల్లువల్ నగర్లలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , మాజీ కౌన్సిలర్ రాజేందర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ , డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,గుణశేఖర్, బాబురావు, రాజన్, పడమటిమల్లారెడ్డి,మూర్తుజా, ప్రదీప్, అహ్మద్,శివ కుమార్, జై సింహా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఈసీ ఓట్ల దొంగతనం ప్రజాస్వామ్యానికి అవమానం

## బిజెపి కోసం ఈసీ ఓట్ల దొంగతనం చేసింది

## ఈసీ చేసిన ఓట్ల దొంగతనంతో మోదీ ప్రధాని పీఠంపై కూర్చున్నారు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రెస్ మీట్ పెట్టి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో పటిష్టమైన ఆధారాలతో కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. ఈసీ బీజేపీ రెండు ఒకటే అని నిరూపించారు. మోడీ ప్రధాని పీఠంపై దొడ్డి దారిన కూర్చున్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ కళ్ళు తెరిచి ఓటరు జాబితాను నిష్పక్షపాతంగా వ్యవహరించి తప్పులను సరిదిద్ది ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పాలి ఈసీకి ఎవరైనా తమ అనుమానాలను అడిగితే వారిని బెదిరించే ధోరణి మానుకోవాలి బీహార్ ఎన్నికలు బ్యాలెట్ తో నిర్వహించి ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలి దీంతో బిజెపి అసలు రంగు బయటపడుతుంది ఇప్పటికైనా తప్పు తెలుసుకొని సరిదిద్దుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా గ్రామాల వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టి తమ పోరాటం కోన సాగిస్తాం అయినా ఇలాగే కొనసాగితే ఎన్నికలు బహిష్కరించి రోజులు కూడా వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, గోనె శ్రీనివాస్, గుడుగుల, శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, రాజా గౌడ్, ఐరేని సందీప్, పంపరీ లక్ష్మణ్, లక్ష్మీరాజ్యం, మసూద్, రాంకుమార్ గౌడ్, సర్వర్, జమీల్, సిద్దిక్ , సిరాజ్, భాస్కర్, దోమకొండ శ్రీనివాస్, లక్క పతిని గంగాధర్, కిరణ్, కస్తూరి నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భూలక్ష్మి దేవి బోనాలు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల భూలక్ష్మి దేవి బోనాలు, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఆదివారం తెల్జూరి బాల్ రాజ్ (బాలకృష్ణ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూలక్ష్మి దేవి అమ్మవారి ఆశీస్సులతో వీరపట్నం ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి, పోతరాజుల విన్యాసాలతో, శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు ఎండి.సల్మాన్, సురమోని బాబు, దోమ భాను యాదవ్, నరేష్, ముత్యాల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.ఎ

# దేవాదుల గోదావరి నీరు తో ఘనప సముద్రం నీటి నిల్వను నింపాలి

## ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం దేవాదులప్రాజెక్ట్ నుండి గోదావరి నీరు రామప్ప చెరువులోచేరడంజరుగుతుందని అలా చేరిన నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా గణపసముద్రం చెరువులోకి నీటిని వదిలి దాని ఆయకట్టు రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా ఎమ్మార్వో కు వినతి పత్రంను బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ రావు ఆధ్వర్యం లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుగ్గిశెట్టి పున్నం చందర్ ,ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి,బూత్ అధ్యక్షులు కాశెట్టి సాయి కన్వీనర్,మండల కన్వినర్ రాజు పాల్గొనడం జరిగింది. అలాగే రేపు మండల కేంద్రం లో జరిగే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో అందరు పెద్ద ఎత్తున పాల్గొనిస్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేస్తూ బావితరాలకు తెలియజేయాలనీ కోరడం జరిగింది.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 121 మందికి 35,62,000 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే, వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15శాతం, 20శాతం మాత్రమే చెల్లిస్తుందని, అయితే ఆసుపత్రుల్లో లక్షల్లో ఖర్చు ఉంటే కేవలం 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో కనీసం 50శాతం బిల్లు ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు. మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రంథాలయ సమాచార శాస్త్రంపై ఏఐ ప్రభావం: సవాళ్లు, అవకాశాలు"



**అక్షర విజేత :** కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రస్తుత యుగంలో అన్ని రంగాలను మార్చివేస్తుంది.అందుకు గ్రంథాలయ సమాచార శాస్త్రం (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (ఎల్.ఐ.ఎస్.) కి కూడా ఏలాంటి మినహాయింపు లేదు. కనుక ఈ మార్పుల నుండి గ్రంథాలయ శాస్త్రం కూడా తప్పించుకోలేదు. ఏఐ సాంకేతికతలు గ్రంథాలయాలను మరింత స్మార్ట్గా, సమర్థవంతంగా వినియోగదారులకు సులభంగా అందుబాటులో ఉండేలా చేస్తున్నాయి. అయితే, ఈ పరివర్తనలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి.

**ఏఐ తో కలిగే ప్రయోజనాలు (అవకాశాలు):**

1. స్వయం సమర్థవంతమైన చాలకీకరణ:

**డేటా వర్గీకరణ నిర్వహణ:**

ఏఐ అల్గోరిథంలు పెద్ద మొత్తంలో డేటాను వేగంగా వర్గీకరించి, శోధనను సులభతరం చేస్తాయి.

**డిజిటల్ గ్రంథాలయాలు :**

ఏఐ -ఆధారిత సిస్టమ్స్ డిజిటల్ గ్రంథాలను స్వయంచాలకంగా ట్యాగ్ చేయడం, సూచించడం అలాగే నిర్వహించడంలో సహాయపడతాయి.

**2. మెరుగైన వినియోగదారు అనుభవం:**

**వ్యక్తిగతీకరించిన శోధనలు:**

ఏఐ (చాట్‌బాట్లు మరియు వర్చువల్ అసిస్టెంట్లు వంటివి) వినియోగదారులకు వారి అవసరాలకు అనుగుణంగా సమాచారాన్ని అవి అందిస్తాయి.

**సిఫార్సు వ్యవస్థలు:**

ఏఐ, వినియోగదారుల చరిత్ర, ప్రాధాన్యతల ఆధారంగా పుస్తకాలను, వ్యాసాలను సిఫార్సు చేస్తుంది.

**3. డేటా విశ్లేషణ పరిశోధన:**

**ప్రవృత్తి విశ్లేషణ:**

ఏఐ, గ్రంథాలయ డేటాను విశ్లేషించి, ఏ విభాగాలు ఎక్కువ డిమాండ్‌లో ఉన్నాయో గుర్తించగలదు.

**పరిశోధన సహాయకాలు:**

ఏఐ, టూల్స్ పరిశోధకులకు సంబంధిత పత్రాలను వేగంగా కనుగొనడంలో సహాయపడతాయి.

**ఏఐ తో ఎదురయ్యే సవాళ్లు:**

**1. ఉద్యోగాలపై ప్రభావం:**

**మానవ (ఉద్యోగుల పాత్ర తగ్గుదల):**

ఏఐ- స్వయంచాలకీకరణ వల్ల గ్రంథాలయ నిర్వాహకులు అలాగే సమాచార నిపుణుల ఉద్యోగుల సంఖ్య మారవచ్చు లేదా తగ్గవచ్చు.

**కొత్త నైపుణ్యాల అవసరం:**

గ్రంథాలయ , సమాచార శాస్త్రంలో ప్రొఫెషనల్స్ ఏఐ- అలాగే డేటా సైన్స్ గురించి మరింత లోతుగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

**2. డేటా గోప్యత భద్రత:**

వినియోగదారుల డేటా రక్షణ:

ఏఐ ఎక్కువ డేటాను సేకరిస్తుంది కాబట్టి, డేటా గోప్యత, అలాగే డేటా భద్రతా సమస్యలు తలెత్తవచ్చు.

**బయాస్ - నమ్మకం:**

ఏఐ అల్గోరిథంలు తప్పుడు లేదా పక్షపాత సమాచారాన్ని అందించే ప్రమాదం కూడా ఉండవచ్చు.

**3.సాంకేతిక ఆర్థిక అడ్డంకులు:**

**అధునాతన సాఫ్ట్‌వేర్ ఖర్చు:**

చిన్న గ్రంథాలయాలకు ఏఐ టూల్స్ అమలు చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం.

**టెక్నికల్ సపోర్ట్ లేకపోవడం:**

కొన్ని ప్రాంతాలలో ఏఐ సాంకేతికతలకు తగిన మదుపు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ సపోర్ట్ లేకపోవచ్చు.

చివరిగా... ఏఐ, గ్రంథాలయం అలాగే సమాచార శాస్త్ర రంగాన్ని పూర్తిగా ఊహించని రీతిలో అత్యంత వేగంగా మార్చేస్తోంది.అలాగే ఇది సమర్థతను కూడా గణనీయంగా పెంచుతుంది. వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. పరిశోధనలను సులభతరం చేస్తుంది. అయితే, ఉద్యోగాలు, డేటా భద్రత మరియు సాంకేతిక అడ్డంకులు వంటి సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉంది. ఏఐ ని సరైన విధంగా ఉపయోగించుకుంటే, గ్రంథాలయాలు భవిష్యత్తులో మరింత ప్రభావవంతంగా మరియు సులభంగా అందుబాటులో ఉండే సమాచార కేంద్రాలుగా మారగలవు. ఈ సవాళ్లను ఎదుర్కొని, అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే, ఈ రంగం భవిష్యత్తులో మరింత ఆశాజనకమైనా వృద్ధి చెందుతుంది. లిడాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# కామాంధులకు రేవన్న కేసు ఒక హెచ్చరిక

(సి.హెచ్.ప్రతాప్)

**అక్షర విజేత :** మహిళలపై లైంగిక నేరాలు, ప్రత్యేకించి రాజకీయంగా ప్రభావవంతులైన వ్యక్తులచే జరిగే నేరాలు, తరచూ శిక్షలకంటే బలమైన సమాజ విమర్శలకే పరిమితమవుతున్నాయి. కానీ ప్రజ్వల్ రేవన్న కేసు న్యాయం ఎలా ఉండాలో చూపించిన ఉదాహరణగా నిలిచింది. అత్యంత క్రూరమైన నేరాల్లో ఒకటైన మహిళలపై సుదీర్ఘకాలం లైంగిక దాడులు, బ్లాక్‌మెయిల్, వీడియోల రూపంలో వికృత అప్రకటనలకు పాల్పడినందుకుగాను ప్రజ్వల్ రేవన్నకు కోర్టు జీవిత ఖైదును విధించడం మానవతా విలువలకు గౌరవాన్ని చాటింది.ఇందువలన యావత్ న్యాయవ్యవస్థకు వాడవాడలా ప్రజలు జేజేలు పలుకుతున్నారు. రెండు దశాబ్దాలకు పైగా మహిళలపై పలు లైంగిక దాడులకు పాల్పడిన ప్రజ్వల్, తాను రాజకీయం, అధికార పదవులను తప్పుడు ప్రయోజనాలకే వినియోగించినట్లుగా అభియోగాలు ఉన్నాయి. పలువురు మహిళలను మోసం చేసి, వారి వ్యక్తిగత క్షణాలను వీడియోల రూపంలో చిత్రీకరించి, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన ఇతడు చివరికి న్యాయముందు నిలబడ్డాడు. విచారణలో కోర్టు పొందిన ఆధారాలు, బాధితుల వాంగ్మూలాలు అతని నేరాన్ని నిరూపించాయి. శనివారం నుండి కోర్టు తీర్పు ప్రకారం అతనికి విధించిన జీవిత ఖైదు శిక్ష అధికారికంగా ప్రారంభమైంది. ఇప్పటివరకు విచారణలో ఉన్న నిందితుడిగా ఉన్న అతడి హోదా ఇప్పుడు "దోషిగా తేలిన ఖైదీ"గా మారింది. గత 14 నెలలుగా బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్న అతడికి ఖైదీ నంబర్ 15528 కేటాయించబడి, హై-సెక్యూరిటీ బారక్స్‌కి తరలించారు. శిక్ష ప్రారంభమైన వెంటనే జైలు అధికారులు అతడికి తెల్ల రంగు ఖైదీ దుస్తులు జారీచేసి, జైలు నిబంధనల ప్రకారం పనులు కేటాయించనున్నారు. ఈ తీర్పు దేశ న్యాయ వ్యవస్థ యొక్క నిష్పాక్షికతకు, ప్రజల పక్షాన నిలబడిన వ్యవస్థకు నిదర్శనంగా నిలిచింది. బాధితులను అణగదొక్కే ప్రయత్నాలను సమాజం త్రోసిపుచ్చాల్సిన అవసరం ఎంత ఉందో, న్యాయ వ్యవస్థ అర్థవంతంగా స్పందించడం అంతే అవసరం. మన న్యాయవ్యవస్థ అద్భుతంగా తన కర్తవ్యాన్ని అతి సమర్థవంతంగా నిర్వర్తించడం అభినందనీయం. ఇదే ఈ కేసు ద్వారా మానవమృగాలకు ఎదురైన మరో గుణపాఠం. ఇంతటి ఘోరమైన నేరాలకు పాల్పడిన వారిపై శిక్షలు కఠినంగా అమలవ్వాల్సిందే. లైంగిక నేరాలపై శిక్షలు వేగంగా అమలయ్యే తీరు ఉంటేనే బాధితులకు న్యాయం జరుగుతుంది. ఇలాంటి తీర్పులు భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు భయభ్రాంతులు కలిగించే చర్యగా పనిచేస్తాయి.ఈ ప్రపంచం మహిళలు, బాలబాలికలు భయపడకుండా స్వేచ్ఛగా జీవించగల వేదికగా మారాలంటే, న్యాయ వ్యవస్థ నిర్దయగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ప్రజ్వల్ రేవన్న కేసు అందుకు ఉదాహరణగా నిలిచింది.

# బోర్గాం(పీ)లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు










**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్ మండలం బోర్గాం(పీ) గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ (పల్లె దవాఖాన), శాఖా గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీస్తూ, రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యునైజేషన్, ఏ.ఎన్.సీ చెకప్ లు, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సదివినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవా కార్యక్రమాల గురించి ముందస్తుగానే ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ, ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలని అన్నారు. కాగా, హెల్త్ సెంటర్ కు నూతన భవనం మంజూరైనందున, త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ హెల్త్ సెంటర్ పక్కనే నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. తాత్కాలిక భవనంలో ఇరుకిరుకు గదులలో లైబ్రరీ కొనసాగుతుండడాన్ని గమనించి, సమీపంలోనే మరో భవనంలో దీనిని మార్చాలని, పాఠకులకు అనువుగా ఉండేలా చూడాలని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డిని ఆదేశించారు. లైబ్రరీలో సమయ పాలన విధిగా పాటించాలని, అన్ని రకాల పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికీ కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు హేయమైన చర్య..!

## ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** దొంగ ఓట్ల తొలగింపు పై గళమెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బీజేపీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది.అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబై తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్యఅని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖండించారుబిసి వ్యతిరేక పార్టీ అయిన బీజేపీ బిసి బిల్లుకు కూడా ఇవ్వడం లేదన్నారు ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని ఎమ్మెల్యే తెలిపారుప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు ఈ సోమవారం గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు వచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసం మే వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని ఎమ్మెల్యే అన్నారు.హైడ్రా పై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారునేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రాష్ట్ర పూర్వక అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# నులి పురుగుల నివారణ మాత్రలు అందరికీ పంపిణీ చేయాలి






కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

బోర్గాం(పీ) ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 01 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బోర్గాం(పీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా అధికారులతో కలిసి పాఠశాలకు చెందిన బాలబాలికలకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నాలుగు లక్షల మంది 01-19 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడిలలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల ఎవరైనా తప్పిపోతే, ఈ నెల 18న మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి ఆల్బెండజోల్ మాత్ర వేసేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యా శాఖతో పాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఈ మాత్ర వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కాగా, విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, ఆహార పదార్థాలు తినే ముందు చేతులను చక్కగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. 1009 మంది విద్యార్థిని,విద్యార్థులు కొనసాగుతున్న బోర్గాం(పీ) ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహణ గురించి ప్రజల్లో ఎంతో సదభిప్రాయం ఉందని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని కలెక్టర్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఇంకనూ పెద్ద మొత్తంలో సదుపాయాలు కావాల్సి ఉన్న పక్షంలోనూ రాష్ట్ర స్థాయిలోని ఉన్నతాధికారులను సంప్రదించి సౌకర్యాల మెరుగుదలకు చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి






ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారుల హాజరును పరిశీలించేందుకు అటెండెన్స్ తీసుకోవాలని సూచించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీలో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 83 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణికి పలు శాఖల జిల్లా అధికారులు గైర్హాజర్ అయ్యారు. మరికొంత మంది తమ కింది స్థాయి అధికారులను పంపించారు. దీనిని గమనించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు గైర్హాజరు కావడం సమంజసం కాదన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అత్యవసరమైన పని ఉంటే, ముందుగానే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్ రావు, మెప్మా పీ.డీ రాజేందర్, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన డాక్టర్ స్వప్న



**అక్షర విజేత, చేవెళ్ల :** సోమవారం ఉదయం 11 గం.లకు బాలుర ప్రాథమిక పాఠశాల జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైద్య అధికారి స్వప్న కార్యక్రమం ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. కలుషిత ఆహారము, ఈగలు వాలిన తినుబండారాలు దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన ద్వారా, కాళ్ళకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, వంట సరుకులు, శుభ్రమైన నీటితో కడగకపోవడం వలన వ్యాప్తి చెందుతాయి. ఇసుకలో చెప్పులు లేకుండా నడవడం, మురికి నీరుకి దగ్గర్లో ఉండటం, ఇన్ఫెక్షన్ ఉన్న ఆహారం తినడం, అపరిశుభ్ర పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయి. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా వుండుట వల్ల పిల్లలు అందులో ఆడుకొనుట వల్ల అందులోని నులిపురుగులు వాటి లార్వాలు జీర్ణకోశంలోనికి ప్రవేశించడం వలన వ్యాప్తి చెందుతాయి. కావున చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లు పెరిగినప్పుడు వాటిని కత్తిరించుకోవాలి బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. జంక్ ఫుడ్ తినొద్దని, తాజ ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యము, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారు కాబట్టి ఈ జాగ్రత్తలు విద్యార్థులు అందరూ పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి, హెల్త్ అసిస్టెంట్ డి. శ్రీనివాసులు, ఎ.ఎన్.ఎంలు దేవి, వీణ, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) నూతన జిల్లా కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు సోమవారం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జర్నలిస్టులు నీతి, నిబద్ధతతో పని చేయాలని ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంపై జిల్లా అధ్యక్షుడు మాధవ రావు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం ను %బఎఱ (అయబ%) నాయకులు మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ రావు, బి రాజు, జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు చీర్ల ఆంజనేయులు, నరసింహారాజు, కోశాధికారి అరుణ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, వనపర్తి టౌన్ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ జిల్లా నాయకులు నరేష్ గౌడ్, రంగస్వామి, వార్త శీను, వెంకటేష్ గౌడ్, ధనుష్, గోపాలకృష్ణ, దాచ హరీష్ కుమార్, ముంత రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లుకు శంకుస్థాపన



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామంలో సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెంటూర్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆమీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద నిరుపేదలకు ఇల్లు నిర్మించుటకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని అప్పుడు ఇందిరాగాంధీ హయాంలో నిర్మించిన ఇండ్లు ఇప్పటివరకు కూడా చెక్కుచెరకుండా ఉన్నాయని ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా నాణ్యత మైన ఇండ్లు ను నిర్మిస్తుందని అన్నారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ కట్టిస్తామని చెప్పి పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకోలేదని పది సంవత్సరాల నిరుపేదల కల కాంగ్రెస్ ప్రభుత్వం లో నెరవేరిందని వారు అన్నారు. నిరుపేదలు మన గ్రామంలో ఎవరు ఉన్న వారిని గుర్తించి రాజకీయాలకు అతీతంగా నిర్మిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చిమ్మిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు దాసరి వెంకటేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొట్ట కర్ణాకర్, చేబర్తి వెంకటేష్, దాసరి బాలయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్ట రాజు, చిన్న మల్లేష్, రాయపోలు ఎల్లం గౌడ్, తిమ్మక్క పల్లి శ్రీనివాస్ గౌడ్, చెక్కల నరేష్,రీప్పల మోహన్, పెద్దొల్ల నరసయ్య,కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి..




**అక్షర విజేత,ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం పరిధిలోని జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్‌లోని ఎంపీపీస్, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను రజితాపరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్టుగా చెప్పారు. ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు వనమాల, పాఠశాల హెచ్ ఎం. హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి,ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్,బాకారం అరుణ్, రంగుల శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జర్నలిస్ట్ బ్యాడ్మింటన్ పోటీలు

విజేతలుగా నిలిచిన కోర్న సందీప్, బైర శ్రీకాంత్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ బ్యాడ్మింటన్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. క్రీడలలో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్ లో జర్నలిస్టులకు బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతడ్పుల రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం జరిగిన పోటీలలో కోర్న సందీప్, బైరా శ్రీకాంత్ ల జట్టు ఫైనల్ మ్యాచ్లో రాజలింగం, దశరత్ లతో తలపడ్డారు. హోరా హోరిగా జరిగిన బెస్ట్ ఆఫ్ త్రీ ఫైనల్ మ్యాచ్లో 2-1 తేడాతో సందీప్, శ్రీకాంత్ ల జట్టు విజయం సాధించి బ్యాడ్మింటన్ విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం రోజు బహుమతులు ప్రధానం చేయనున్నారు. ఈ పోటీలకు ఆర్గనైజర్లుగా జైపాల్, శ్రీనివాస్ లు వ్యవహరించారు.

# పభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**అక్షర విజేత,చేవెళ్ల :** నులిపురుగుల నివారణే లక్ష్యం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల బాలికల్లో నులిపురుగుల సమస్య నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరము రెండు విడతల్లో నులిపురుగు నివారణ మాత్రలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పికెట్ గాంధీ కాలనీలో ఆవుల వెంకటయ్య పెద్దకర్మలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పికెట్ గాంధీ కాలనీ, జూబ్లీ బస్టాండ్ సమీపంలో ఆవుల వెంకటయ్య పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. భవానినగర్ నివాసి, సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ కందవాడ గ్రామ తన తండ్రి శేరి గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచితగ తనయులు దశరథ్ రెడ్డి బాల్ రెడ్డిలు వైకుంఠ రథాన్ని సోమవారం గ్రామపంచాయతీకి అందజేశారు. వైకుంఠ రథ ప్రారంభోత్సవానికి చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశం మరియు చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ హాజరైనారు. గ్రామ పెద్దలు శాలువాలతో వారిని సత్కరించారు ఈ కార్యక్రమాన్ని కమిషనర్ వెంకటేశం చేతుల మీదుగా సీఐ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రారంభోత్సవం చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని వైకుంఠ రథాన్ని బహుకరించడం మంచి విషయం అనిఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోలిపురం భల్వంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కావలి రవీందర్, కుర్వ మల్లేష్, శేరి పెంటరెడ్డి, మల్లారెడ్డి గూడ మాజీ సర్పంచ్ మోహనరెడ్డి, సాయిరెడ్డి గుర్రాల రాఘవరెడ్డి, ఆవుసుల సునీల్, బండ కన్నయ్య రంగారెడ్డి, మోసిన్, పూజారి రాజేష్, పాల్గొన్నారు

## మెట్టు దామోదర్ రెడ్డి తల్లి దశదినకర్మలో హాజరైన తెలుగుదేశం రాష్ట్ర నాయకులు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి మాతృమూర్తి దశదినకర్మ సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో కల్వకోలు ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి తల్లి దశదినకర్మ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, భువనగిరి నియోజకవర్గాల పరిశీలకులు గుమ్మడి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పోలను వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి అసెంబ్లీ నాయకులు నవీన్ కుమార్, అంజన్ గౌడ్, ఆదిభట్ల మున్సిపల్ కార్యదర్శి పరమటి బాలరాజ్, బోసికొండ వెంకటేష్, సీనియర్ జర్నలిస్టులు సురమోని సత్యనారాయణ, హనుమంతు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### భారస పార్టీ నాయకులు రిప్పల స్వామి ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని భారస పార్టీ నాయకులు రిప్పల స్వామి అన్నారు. సోమవారం రోజు గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గజ్వేల్ ప్రభుదాస్ సంపత్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను రిప్పల స్వామి ప్రతాపరెడ్డి చేతులమీదిగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో హరీష్ చొరవతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సిఎంఆర్ఎఫ్ పథకం అందరికి ఉపయోగపడుతుంది గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి హరీష్ రావు సూచనతో తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి చొరవతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారినపడి ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు ఖర్చు పెట్టుకుని వైద్యం చేయించుకున్నట్లయితే వారిని ఆర్థికంగా ఆదుకొని నిలబెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ ఈ కార్యక్రమం లో రంజిత్ రెడ్డి ఎండీ హామీద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బోయినపల్లి లో ఘనంగా హాజ్రాత్ సయ్యద్ మిస్కిన్ షా ఖాద్రి దర్గా ఊర్సు ఉత్సవాలు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** న్యూ బోయినపల్లి కడక్ పురలోని హాజ్రాత్ సయ్యద్ మిస్కిన్ షా ఖాద్రి దర్గా ఊర్సు ఉత్సవాలు ఆదివారం రాత్రి సయ్యేద్ అథెర్ (దర్గా చోటు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మరియు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధులుగా హాజరై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ఊర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, హిందూ ముస్లింలు సోదరభావంతో కలసి పాల్గొనడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు అన్వార్ సబ్రీ, ఇర్ఫాన్ సబ్రీ, మహమ్మద్ ఐజాజ్ షా ఖాద్రి, హస్మాత్ హుస్సేన్, సయ్యేద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. రసూల్ పుర (వార్డు 2) బి. ఆర్ .ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు గౌస్ మరియు వారి అనుచరులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ సమక్షంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గౌస్ కి మరియు వారి అనుచరులకు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పనితీరు నచ్చి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. వారి నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ స్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని, ఆ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని తెలిపారు, మైనారిటీల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని, ఈ దేశంలో అన్ని కులాలు, మతాలు కలిసిమెలసి జీవించాలనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని శ్రీగణేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫిక్, నరేష్, గణేష్ టెంపుల్ కమిటీ మెంబర్ మల్లేష్ ,నాగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ నూతన నగర కార్యవర్గం




**అక్షర విజేత, చేవెళ్ల :** ఆధ్వర్యంలో నగరసభ నిర్వహించడం జరిగింది నూతన నగర కార్యవర్గం నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతొ జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నరు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నది అన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దీక్ష భక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థ నిలిచిందని అన్నారు. నూతనంగా ఎన్నికైనటువంటి నగర అధ్యక్షులు శివకుమార్ నగర కార్యదర్శి హారిక, ఉపాధ్యక్షులు హర్షిత ,అనిల్, హరికృష్ణ ,మహేశ్వరి, సంయుక్త కార్యదర్శిలు శిరీష, వివేకానంద ఆకాష్ ,ప్రశాంత్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ జైపాల్ ,మణిచందన్ ఎస్ఎఫ్ ఎస్ కన్వీనర్ మల్లేష్, వెంకటేష్ ,అక్షయ గర్ల్స్ కన్వీనర్ పావని, ప్రవళిక ఎగ్జిక్యూటివ్ నెంబర్ సందీప్, నాజర్, అక్షిత ల,శ్రావణి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 84 ఫిర్యాదులు

### ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వీసోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి , విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులను నులిపేద్దాం

### 19 సంవత్సరాలలోపు ఉన్న వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారము పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని ,జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాల లో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ%ష్ట్ర% కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సం . వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని, ,ఈ సమస్యల నివారణ కు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు ,ఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పిల్లలకు శరీరంలో ఏర్పడే నులిపురుగులు రక్తహీనతకు కారణమవుతాయని, కాబట్టి వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ తినడానికి ముందు తర్వాత పరిశుభ్రంగా చేతులను కడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోకుండా అపరిశుభ్రతతో భోజనం చేస్తే క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని చెప్పారు. అదేవిధంగా, పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈరోజు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక మాత్రని నమిలి మింగాలని కలెక్టర్ సూచించారు. స్వయంగా కొంతమంది విద్యార్థులకు కలెక్టర్ ఆల్బెండజోలు మాత్రమే తినిపించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో సదుపాయాలు కల్పించడమే కాకుండా వాటికోసం ఎంతో ఖర్చు చేస్తుందని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పాఠశాల నుంచి ఎవరైనా ఐఐటీలో సీటు సంపాదిస్తే వారిని ఇంటికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ ప్రోత్సహించారు. ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ప్రమతంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతకోట లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వకు సంబంధించి బోర్డును పరిశీలించారు. సేల్ రిజిస్టర్ను, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి అవసరమైనంతవరకే రైతులకి యూరియా బస్తాలను విక్రయించాలని, అదనంగా విక్రయించవద్దని సూచించారు. రైతులకు అనుకూలంగా యూరియా నిలువకు సంబంధించిన బోర్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, డిజిసిఒ సుబ్బలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం కాపాడే సి.పి.ఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి






### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిలి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా మనుషులు అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రాణాలు కాపాడగలిగె సి. పి.ఆర్. (కార్డియాక్ పల్మనరి రిసెక్రియేషన్) విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని అవసరం ఉన్నప్పుడు ప్రయోగించి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సి.పి.ఆర్ పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి.పి.ఆర్ చేసే విధానం భారత దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, అదే ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు సి.పి.ఆర్. ఎలా చేయాలో శిక్షణ పొందుతారన్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడో ఒక చోట వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడం వల్ల చనిపోతున్నారని, ఇలాంటి వారికి కొన్ని క్షణాల లోపు సి.పి.ఆర్ విధానం చేయడం వల్ల 85 శాతం తిరిగి బతికించే అవకాశం ఏర్పడుతుందన్నారు. నిత్యజీవితంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎవరికైన వచ్చి ఎవరైనా చూస్తే వెంటనే సి.పి.ఆర్ చేసి ఒక నిండు ప్రాణం కాపాడిన వారవుతారని, అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ విధానాన్ని నేర్చుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విభాగం వారిగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విలేకరులు, ఇతర శాఖల సిబ్బందికి సైతం శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు ను ఆదేశించారు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య అడిషనల్ ఎస్పీఆర్ వీరారెడ్డి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ వైద్య విభాగం నుండి డా. రఘు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బోయపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కి వినతి



**అక్షర విజేత బెల్లంపల్లి :** తాండూర్ మండలం బోయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సమస్యలను పరిష్కరించాలని తాండూరు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీ లో వర్షం పడితే ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బోయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సర్వీస్ రోడ్ కి కిందికి ఉండడం వల్ల మరియు నీరు వెళ్లే మార్గంలో ప్రైవేట్ వ్యక్తుల ఫామ్హౌస్ ఉండడంవల్ల వర్షపు నీరు మోరీ లోకి వెళ్లకుండా ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు మండల స్థాయిలో ఉన్న ఉన్నత అధికారులు సందర్శించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన ఎంపీడీవో సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ప్రజలు నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి

### ప్రజావాణిలో పోలీసు కమిషనర్ సాయిచైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఫిర్యాదిదారుల నుండి 22 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సీపీ అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. , వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## ఈనెల 13,14న ఖమ్మం లో జరిగే యాదవుల

# రేజంగ్ లా రజ కలశ యాత్రను జయప్రదం చేయండి

**అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మల్లిబాబు యాదవ్, వెంకట నరసయ్య, సింహాద్రి యాదవ్**




**అక్షర విజేత ఖమ్మం :** ఈనెల 13,14న ఖమ్మంజిల్లాలో అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న యాదవ రేజంగ్ లా రాజ్ కలశ యాత్రను రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయవలసిందిగా జిల్లా యాదవుల ను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ సోమవారం నాడు ఖమ్మం స్థానిక కృష్ణ ఫంక్షన్ హాల్ లో యాదవ రేజింగ్ లా కలశ యాత్ర ను గురించి చర్చించడానికి యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ 1962 భారత్ చైనా యుద్ధంలో అమరవీరులైన అహిర్ ( యాదవ) రెజిమెంట్ కు సంబంధించిన 114 మంది యాదవ వీరుల ప్రాణ త్యాగాలను ఈ దేశం నిర్లక్ష్యం చేసి మరిచిపోయిందని, ఎంతో దేశభక్తితో చైనా ను మన భారతదేశంలోని భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకున్న యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. యాదవ వీరుల స్మృత్యర్థం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ను చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా మన ఖమ్మం జిల్లాకు ఈనెల13న చేరుకుంటుందని, 14వ తేదీ గురువారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్, మయూరి సెంటర్ నుండి మహబూబాబాద్ వరకు జిల్లాలో యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల కోటయ్య, పొదిల సతీష్, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, బొల్లి కొమరయ్య, మొరిమేకల అమరయ్య, చెవుల ఖాదర్ బాబా, తుప్పాతి రవికుమార్, తెల్లబోయిన రమణ, వాకధాని కోటేశ్వరరావు తొడేటి లింగరాజు, మేడుదుల మల్లేష్, పొదిల భూపతి, పొదిల తిరుపతిరావు ప్రవీణ్ యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్**





**అక్షరవిజేత,పాపన్నపేట :** భూభారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ఇందిరమ్మ మోడల్ హౌస్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.పాపన్నపేట మండలంలో తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో అర్జీలు ఎందుకు పెండింగ్ లో ఉంటున్నాయి, పరిష్కారం కాకపోవడానికి కారణాలు ఏమిటని పూర్తి స్థాయిలో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ని పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అహేతుక అంశాలతో పాఠ్యాంశాలు










**న్యూ ఎడ్యుకేషన్ పాలసీ దేశానికి అత్యంత ప్రమాదం**

**కరోనా ముందు నుంచి 1800కు పైగా అంశాలు మార్పు**

**జీవపరిణామ క్రమ సిద్ధాంతాన్ని మార్చి దైవత్వాన్ని చొప్పించే యత్నాలు**

**జీవికే 20వ వార్షికోత్సవ సెమినార్లో ప్రముఖ కవి, రచయిత, జీవశాస్త్ర ప్రొఫెసర్ దేవరాజు మహారాజు**

**ట్రంప్, మోడీ ఫ్రెండ్షిపయితే మనదేశం దిగుమతులపై 50శాతం సుంకాలెందుకు: మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం.**





**అక్షర విజేత ఖమ్మం:-** నూతన విద్యావిధానం దేశానికి అత్యంత ప్రమాదమని, బీజేపీ అధికారంలోకి వచ్చాక కోవిడ్ ముందు నుంచి ఇప్పటికీ 1800కు పైగా అంశాలను మార్చిందని జీవశాస్త్ర ప్రొఫెసర్, కవి, రచయిత, కవిరాజు త్రిపురనేని రామస్వామి తొలి జాతీయ అవార్డు గ్రహీత దేవరాజు మహారాజు అన్నారు. మానవశక్తి స్థానంలో దైవశక్తిని చొప్పించి అజ్ఞానం వైపు విద్యావిధానాన్ని తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం 20వ వార్షికోత్సవం నేపథ్యంలో బోడేపూడి స్మారకోపన్యాస సావనీర్ ఆవిష్కరణ సందర్భంగా సైన్స్, చరిత్ర పాఠ్యాంశాల మార్పులపై స్థానిక మంచికంటి భవన్లో బీవీకే ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సెమినార్లో దేవరాజు మహారాజ్ మాట్లాడారు. బోడేపూడి జయంతో మమేకమై జీవించేవారని తెలుసుకున్నానని చెప్పారు. పాఠ్యాంశాల మార్పువల్ల భావిభారత పౌరులకు తీరని ప్రమాదమని హెచ్చరించారు. కరోనా ముందునుంచి 1,800కు పైగా అంశాలను కేంద్రప్రభుత్వం మార్చిందన్నారు. సహేతుకమైన అంశాలను మార్చి అహేతుకమైన అంశాలను జోడించారని తెలిపారు. ఎప్పటి నుంచో ఉన్న జాతీయ విద్యావిధానాన్ని మార్చి అసంబద్ధమైన, అశాస్త్రీయతతో కూడిన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ-2020ని తీసుకొచ్చారన్నారు. జీవపరిణామక్రమ సిద్ధాంతాన్ని మార్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానవజాతి ఈ భూమి మీదకు ఎలా వచ్చింది? అనేది తెలుసుకోకుండా జీవపరిణామక్రమాన్ని సిలబస్ నుంచి తీసివేయాలనుకోవటం అవివేకం అన్నారు. సహజ వనరుల పుట్టుక దైవశక్తి నుంచి ఉద్భవించిందని చెప్పటం మరో లోపమన్నారు. ఇటువంటి ఐడియాలజీలో శాస్త్రీయత లేని అంశాలన్నీ పాఠ్యాంశాల్లో నుంచి తొలగిస్తున్నారని తెలిపారు. అభూతకల్పనలతో కూడిన అంశాలను చొప్పిస్తున్నారని తెలిపారు. కుంభమేళాల గురించి పాఠ్యాంశాలు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. చరిత్ర, జీవశాస్త్రాలను మార్చి అభూత కల్పనలతో కూడిన అంశాలను చేర్చుతున్నారన్నారు. హిందూరాష్ట్రం ఈ దేశాన్ని మార్చాలని చూస్తున్నారని, హిందూరాష్ట్రమనేది చరిత్రలో లేదన్నారు. అశోకుని కాలంలో మనదేశం బౌద్ధం, ఆ తర్వాత సువిశాలమైన దేశాన్ని మొగలులు స్థాపించారని తెలిపారు. హిందూ అనేది భౌగోళిక పదం మాత్రమేనని, మతానికి సంబంధించింది కాదన్నారు. శివాజీ ఆస్థానంలో 40శాతం మంది అధికారులు ముస్లింలు, జొరంగజేబు ఆస్థానంలో అత్యధిక పాలకులు హిందువులని గుర్తుంచుకోవాలన్నారు. వైజ్ఞానిక అంశాల గురించి లోతైన అధ్యయనం జరిగిందని, కానీ వాటిని కాదని మతపరమైన, అశాస్త్రీయమైన అంశాలను పాఠ్యాంశాల్లో చొప్పించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ట్రంప్, మోడీ ఫ్రెండ్సయితే భారత్ పై 50శాతం పన్నులెలా సుంకించారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మోడీ ఫ్రెండ్ అయినప్పుడు మనదేశ ఉత్పత్తులపై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించినప్పుడు ప్రధాని ఎందుకు స్పందించటం లేదని తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ (ఎం) శాసనసభ పక్ష నేతగా, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులుగా బోడేపూడి వెంకటేశ్వరరావు అందించిన సేవలను తమ్మినేని గుర్తు చేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ రాజీపడలేదన్నారు. చిర్రావూరి లక్ష్మీనారాయణ, మంచికంటి, ఏలూరి లక్ష్మీనారాయణ, బోడేపూడి కార్యాచరణ ఆదర్శనీయమన్నారు. ఏ రైతాంగం కోసమైతే బోడేపూడి వంటివారు పోటుపడ్డారో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యల వల్ల ఇప్పుడు ఆ రైతులే సంక్షోభంలో పడ్డారన్నారు. ప్రధాని మోడీ, ట్రంప్ ఫ్రెండ్షిపయితే భారతీయ ఉత్పత్తులపై 50శాతం పన్నులు వేయటాన్ని ఎలా చూడాలని ప్రశ్నించారు. పాకిస్తాన్పై 19%, కొన్నిదేశాలపై 10, 15 శాతం దిగుమతి సుంకాలు మాత్రమే వేసి ఇండియాపై పెద్దమొత్తం పన్ను వేశారని వివరించారు. ప్రపంచశాంతి నోబెల్ బహుమతి ఇవ్వాలని ట్రంప్ తనకు తానుగా ప్రకటించుకోవటం హాస్యాస్పదం అన్నారు. భారతీయ వ్యవసాయరంగాన్ని ఖతం చేయటమే ట్రంప్ లక్ష్యమన్నారు. అమెరికా ఆగడాలను అడ్డుకోకపోతే దేశ సర్వనాశనం అవుతుందని హెచ్చరించారు. బీవీకే ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు ఆహ్వానితులకు స్వాగతం పలికారు. వైస్ చైర్మన్ పోతినేని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, బీవీకే మాజీ జీఎంలు సీహెచ్ రాజారావు, కె.శ్రీనివాస్, సత్యసాయి సేవ సమితి బాధ్యులు డి.సుధాకర్, ట్రస్ట్ సభ్యులు వాసిరెడ్డి వీరభద్రం, తుమ్మల వెంకట్రావు, గోవిందరావు, ఎస్కే ఎండీ జాని, ఎస్కే అఫ్జల్. ఎస్. నాగేశ్వరరావు, ఎం. సుబ్బారావు, పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

# హద్దు అదుపు లేని మట్టి మాఫియా ఆగడాలు చోద్యం చూస్తున్న అధికారులు

**అనుమతులు లేని అక్రమతోలకాలు, ధ్వంసం అవుతున్న రహదారులు**


**కొండలను కబలిస్తున్న అక్రమ దారులు, ప్రకృతి సంపద లూటీ**

**మైనింగ్ ముసుగులో వందలాది వాహనాలు**

**ప్రభుత్వఆదాయానికి గండి, ఉదాసీనతతో వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

**సమాచార హక్కు చట్టం ద్వారా తెలపాలని దరఖాస్తు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు వెల్లడి**







**అక్షర విజేత ఎర్రుపాలెం :** అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా ప్రకృతి సంపదను కొల్లగొడుతూ మైనింగ్ ముసుగులో అక్రమ రవాణా చేస్తున్న మట్టి మాఫియా ప్రభుత్వఆదాయానికి గండి కొడుతున్నారని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మన్నె ఉషా శారదకు వినతి పత్రం అందజేశారు. మండలంలో గ్రావెల్ తోలకాలకు ఎటువంటి అనుమతులు ఉన్నాయో తెలపాలని, సమాచార హక్కు చట్టం 2025 సెక్షన్ పరిధిలో 6(1)7(1)6(3)4(4)2 జె(11) సెక్షన్ల ప్రకారం పొందుపరచిన ప్రతి విషయాన్ని ధ్రువీకరించాలని కోరారు. ఎర్రుపాలెం రెవెన్యూ పరిధిలో కొండలు, క్వారీలు, మట్టిగుట్టలు ఏ గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్ని ఉన్నాయో సవి వివరంగా తెలపాలన్నారు. మైనింగ్ పరంగా అనుమతులు ఎవరెవరు తీసుకున్నారు, ప్రస్తుతానికి ప్రతిరోజు వందల వాహనాలు ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్న ఉదాసీనతతో వ్యవహరిస్తున్న అధికారులు, వాహనాలకు అద్దెలో శాఖ వారు ఇచ్చిన పరిమితికి మించి ఓవర్ లోడ్ తో మట్టిని తరలిస్తున్నారని, వారి వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్న పట్టించుకునే నాధుడు లేడని ముడుపులు ముసుగులో లావాదేవీలు నడుస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి అన్నారు. ప్రభుత్వానికి, ప్రస్తుత మైనింగ్ తోలకాల వలన గ్రామపంచాయతీకి ఎంత ఆదాయం వచ్చిందో కూడా చెప్పాలన్నారు,అయితే గనులు భూగర్భ పర్యావరణ శాఖల నిబంధనలు లోబడి ఎన్ని క్యూబిక్ మీటర్ల వివరణకు అనుమతి కలిగిఉన్నారో కూడా తెలియజేయాలన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై ఏ శాఖకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు,ఎన్ని పెనాల్టీలు విధించి ప్రభుత్వానికి ఎంత ఆదాయం సమకూర్చారో సంబంధిత విషయాలన్నిటికీ పూర్తి సమాచారం ఇవ్వవలసిందిగా సమాచార హక్కు చట్టం ద్వారా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సగ్గుర్ల సంజీవరావు,నాగులవంచ వెంకట రామయ్య, దూదిగం బసవయ్య, సిపిఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డయాలసిస్ పేషెంట్లు స్వ దినియోగం చేసుకోవాలి

**తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో కొత్తగా ఐదు మిషన్లు ప్రారంభం**







**అక్షర విజేత, తాండూరు :** తాండూరు జిల్లా ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ మేనేజర్ డాక్టర్ రాంబాబు స్టేట్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత ఉమ్మడి రంగారెడ్డి ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ రెడ్డి వికారాబాద్ జిల్లా ఆరోగ్యశ్రీ ఇంచార్జ్ టీం లీడర్ వీరేశంతో కలిసి ప్రారంభించారు, ప్రస్తుతం 60 పేషెంట్లు ఉన్నారు, నూతనంగా ఐదు మిషన్లు అందుబాటులోకి వచ్చాయి వీటితోపాటు 30 మంది దయాలసిస్ పేషెంట్లు లబ్ధి పొందగలరు,ఆరోగ్యశ్రీ సేవల కోసం ఫోన్ నెంబర్ సంప్రదించవచ్చు 9492913384 తెలంగాణ దయాలసిస్ అపెక్స్ మేనేజర్ కిషన్, కిషోర్ కుమార్ క్లినికల్ మేనేజర్ ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు

## లాభాలు ప్రకటించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో

**డివై సీఎంఓ కి వినతి పత్రం అందజేత**



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను తెలియజేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ లోని సిబ్బందికి సంతకాల సేకరణ చేయించి డివై సీఎంఓ డాక్టర్ ప్రసన్న కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ఇప్పటికే గత సం. సాధించిన లాభాలు చెప్పాల్సి ఉండగా యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తూ లాభాలు ప్రకటన చేయకుండా ఉండడం సరైనది కాదని ఈ విషయంలో గుర్తింపు సంఘం లాభాలు అడగకుండా కేవలం 35శాతం వాటా అడగడం సరైన విధానం కాదన్నారు. లాభాలు ప్రకటించిన తర్వాతే 35 శాతం వాటా ప్రకటించాలని, ఇప్పటికే గత సంవత్సరం లాభాల ప్రకటనలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని దానిపై కార్మికులు గుర్రుగా ఉన్నారని వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి ఆర్థిక పరిస్థితిని కార్మికులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పసుపునుటి శ్రీకాంత్, పాటు ఉపాధ్యక్షులు వడ్డకొండ ఐలయ్య, జోరుక వెంకటేష్, నాగవల్లి శ్రీధర్, రంజిత్,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు దొంగల కోటయ్య కుటుంబాన్ని

**పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**





**అక్షర విజేత ఖమ్మం :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు దొంగల కోటయ్య చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుమారుడు దొంగల తిరుపతిరావుని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ %% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మాజీ ఎంపీపీ తిరుపతిరావు, పైడిపల్లి సత్యనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు విక్రం, నవీన్ రెడ్డి, కృష్ణయ్య, దొడ్డ కిషోర్, నవీన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక యువజన సంఘాలు

# శాంతి కమిటీ సమావేశంలో పాల్గొనండి

**ఏర్గట్ల ఎస్. ఐ రాజేశ్వర్**

**అక్ష రవిజేత, ఏర్గట్ల :** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గణేష్ మండపాల ఏర్పాటు చేసే విషయం లో ఏర్గట్ల మండలంలోని వినిమిది గ్రామాల గణేష్ యువజన సంఘాల సభ్యులు ఈ నెల ఆగస్టు 13 బుధవారం రోజున ఉదయం పది గంటలకు మన ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశానికి హాజరు కావాలని ఏర్గట్ల ఎస్.ఐ, పదాల రాజేశ్వర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.కావున మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి యూత్ నుండి నలుగురు సభ్యుల చొప్పున ఈ శాంతి కమిటీ సమావేశానికి హాజరు కావాలని, అలాగే గణేష్ మండపం ఏర్పాటు వివరాలు పోలీస్ సిబ్బందికి అందజేయాలని యువజన సంఘాల సభ్యులను ఆయన కోరారు .

# పాఠశాలలో నిలిచినా వర్షం నీళ్లు





**అక్షర విజేత కృష్ణ :** శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ను తొలగించండి ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ తెలిపారు గత నాలుగు, ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గురుజాల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులలోకి నీరు నిలిచిపోయాయి.తరగతులు నిర్వహించడం ఇబ్బందిగా మారింది అని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ సోమవారం తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్ష కాలం వస్తే చాలు పాఠశాలలోకి నీరు చేరి తరగతులు నిర్వహించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 61మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాల బిల్డింగ్ పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియదు అనే భయాందోళనలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నామని అన్నారు. ఉన్న ఒక్క పాఠశాల గదిలో 1 నుండి 5 తరగతులు నిర్వహిస్తున్నామని అలాగే ఆఫీస్ రూమ్ కూడా అదే రూమ్లో పెట్టుకున్నామని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి ఇట్టి పాత బిల్డింగును కూల్చివేసి నూతన బిల్డింగ్ మంజూరు చేయుటకు అధికారులు కృషి చేయాలని వారు తెలిపారు

## ఏడుపాయల హుండీ ఆదాయం రూ. 26.59 లక్షలు

ఆలయ ఈఓ చంద్రశేఖర్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి హుండీ ఆదాయం రూ.26 లక్షల 59 వేల తొమ్మిది రూపాయలు వచ్చిందని ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో వనదుర్గాదేవి అమ్మవారి హుండీని ఏడుపాయల ఆలయ ఈఓ చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ సులోచన, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి, భక్తుల ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. అమ్మవారి హుండీ ఆదాయం రూ.26 లక్షల 59 వేల తొమ్మిది రూపాయలు వచ్చింది. హుండి లెక్కింపు కార్యక్రమంలో ఏడుపాయల ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, తదితర ఆలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.పాపన్నపేట పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ జన్మదిన వేడుకలు





**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులతో పాటు టీఎన్జీవో బాధ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు భారీగా తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో సుమన్ కు శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. అనంతరం డిచ్ పల్లిలోని మానవత సదన్ లో చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, దినేష్ బాబు, అన్ని యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉచితంగా ప్రభుత్వ పాఠశాలకు యూనిఫామ్,టై బెల్టుల పంపిణీ

కోడూరు కరుణాకర్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థిని,విద్యార్థులకు కోడూరు కరుణాకర్ రెడ్డి పాఠశాల యూనిఫామ్ మరియు టై బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలోనే చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని,భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల అవసరాలు నెరవేర్చడానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్,ఉపాధ్యాయులు కలిమ్ ఉల్లా,న్యాయవాది భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరం నడిబొడ్డున బాలికల పాఠశాల కు రక్షణ కరువు

రోడ్ల వెడల్పుల పేరుతో బాలికల పాఠశాల రక్షణ గోడ కూల్చివేత - పరదాల చాటున విద్యార్థుల మూత్రశాలలు

క్లాస్ రూమ్ ల చుట్టూ జన సంచరణ వ్యాపారాలు,బిక్కు బిక్కుమంటున్న విద్యార్థులు,స్కూల్ ప్రహరీ గోడకు మోక్షం ఎప్పుడు..?

స్కూల్ స్థలం లో నిర్మించే కాంప్లెక్స్ రెంట్లలో స్కూల్ డెవలప్మెంట్ కి 50% రెంట్లు ఇవ్వాలి.!

జార్జిరెడ్డి పిడిఎసు యూ ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల.







**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక ఖమ్మం నగరం నడిబొడ్డున రైల్వే స్టేషన్,ఒకటవ పట్టణ,మరియు మహిళా పోలీస్టేషన్ ల ఎదురుగా ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ ను రోడ్ వెడల్ప్ పేరుతో కూల్చి నెలలు గడుస్తున్నది అని రోజు ఆ స్కూల్ లో చదివే విద్యార్థులు రోజు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు నిత్యం వైన్ షాపులు, బార్ షాపులు, సినిమహాలు,తిరిగే కొంత మంది ఆడపిల్లలను చూసి అసాంఘిక ప్రదర్శనలు చేసే తాగుబోతుల నుండి రోజు ఏదో ఒక సమస్య ఎదుర్కొంటున్నారు అని తాత్కాలికంగా ఉపయోగించే మరుగుదొడ్లు బయట వ్యక్తులు వాడుకుంటున్నారు అని నిత్యం క్లాసులకు ఆటంకం గా పరిసరాలు మారాయి అని ఆవేదన వ్యక్తం చేశారు... పరదాల చాటున మూత్రశాలలు గాలి వానకు ఎన్ని రోజులు ఉంటాయి అని ప్రశ్నించారు... రోడ్ వెడల్ప్ తో పాటు కాంప్లెక్స్ కట్టడానికి తీసుకున్న భూమి కి బదులుగా నిర్మాణం చేసే కాంప్లెక్స్ రెంట్స్ లో 50% రెంట్, స్కూల్ డెవలప్మెంట్ కి కేటాయించాలని డిమాండ్ చేశారు లేకపోతే జార్జిరెడ్డి పిడిఎసు యు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముట్టడించడానికి కూడా వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

# కెసిఆర్ కుటుంబం త్వరలో జైలుకే







గత ప్రభుత్వంలో ప్రతి పథకంలో అవినీతి

బండి సంజయ్, అరవింద్,ఈటెల 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మీరు వ్యతిరేకమ అనుకూలమా....

ప్రాథమిక సహకార నూతన భవనాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత ప్రభుత్వంలో కెసిఆర్ చేపట్టిన పథకాలు అన్నింటిలో అవినీతి ఉందని, కెసిఆర్ కుటుంబం మొత్తం త్వరలో జైలుకు వెళుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ భవనాన్ని సోమవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం కేసీఆర్ ఆయంలో అప్పుల పాలు చేసిందని, వారు ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో అవినీతి జరిగిందని, ప్రతి పథకంలో ఎంక్వయిరీ జరుగుతుందని అన్నారు. త్వరలో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళుతుందని, టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవుతుందని, అందులో ఉన్న నాయకులు బిజెపి కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కవిత బీసీ నినాదం ఎత్తుకొని రోడ్ల పైన ధర్నాలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు, కవిత, కెసిఆర్ కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారని తెలిపారు. బిజెపి పాలిస్తున్న 15 రాష్ట్రాలలో సన్నబియ్యం పథకం లేదని, మరి బిజెపి పాలిస్తున్న రాష్ట్రాల్లో సమ బియ్యం పథకం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు బండి సంజయ్, అరవింద్, ఈటెల 42 శాతం బీసీ రిజర్వేషన్ కు అనుకూలమా, వ్యతిరేకమ బీసీ కు చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లవెల్లి గ్రామంలో ఇప్పటివరకు సిసి రోడ్లు, బ్రిడ్జ్ సాంక్షన్, చెక్ డ్యాములు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చామని అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్లు కావాలంటే ఇంకో 50 వరకు కేటాయిస్తానని అన్నారు. నల్లవెల్లి గ్రామంలో మూడు సంవత్సరాల ఒక్కరు కూడా ఇల్లు ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని అన్నారు. స్థలం లేని వారికి 75 గజాల స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామని అన్నారు. నల్లవెల్లి గ్రామస్తులు నాపైన ఎంతో అభిమానంగా ఉన్నందుకు చాలా సంతోషమని అన్నారు. నల్లవెల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నల్లవెల్లి గ్రామానికి సబ్ స్టేషన్, ఎస్బిఐ బ్యాంకు, ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షలతో భవనం కట్టిస్తామని ఆయన హామీ



ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సి సి బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, నల్లవెల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిచ్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ కొనసాని శ్రీనివాస్, డిచ్ పల్లి సొసైటీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్, నల్లవెల్లి సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది ఎమ్మెల్యే జారె

38 మంది లబ్ధిదారులకు 13 లక్షల 15 వేల విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన.అశ్వారావుపేట.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో ముందుకు సాగుతుందని. మన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు. ఆర్థిక సహాయం మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 13 లక్షల 15 వేల విలువైన చెక్కులను అందజేశామని. ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అర్హులైన వారికి. ప్రభుత్వం అందించే సహాయం చేరేలా ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. పది సంవత్సరాల కాలంలో చేతగాని బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్కరికి రేషన్ కార్డు గాని ఒక్క ఇల్లు గాని ఇవ్వలేని వాళ్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి వార్వలేక అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రతి కాంగ్రెస్ వాళ్లకు ధీటుగా ఎదుర్కొని సమాధానం చెప్పాలని. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. నాయకులు జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. పణి. గ్రామ శాఖ అధ్యక్షులు కూన చిన్నారావు. వేముల నాగేశ్వరరావు. పేరంనాగబాబు. కాసాని పద్మ శేఖర్.మాజీ ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్.ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

# మోడీ నిరంకుశ పాలన..

మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం.

రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు.

దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బీజేపీ.

దొంగ ఓట్లను తొలగించమంటే అరెస్టులు చేయడం దుర్మార్గం.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ని, ప్రియాంక గాంధీ ని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధుని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు.ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసింది.అందుకు సానుకూలంగా స్పందించిన రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాలు బహిర్గతం చేశారు. వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ ని ప్రియాంక గాంధీ ని అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలన చాటి చెబుతుందన్నారు ప్రతిపక్షాల మద్దతుతో గద్దినెక్కిన బిజెపి పార్టీకి ఇదే చివరి అవకాశమని రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బి జె పి' ఓట్ల చోరీ'పై ప్రజల్లోకి

టి పి సి సి అద్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సూత్రప్రాయ నిర్ణయం

బీజేపి ఎలక్టోరల్ మోసాలకు పాల్పడుతోందని ఆరోపణ

నియోజకవర్గాల్లో మరియు మండల స్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్లకు యోచన







**అక్షర విజేత ఖమ్మం :** జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలం సంజీవరెడ్డి భవన్-ఖమ్మం లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను చూస్తున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, శాసనసభ మాజి సభ్యులు కొండబాలకోటేశ్వరరావు,శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బానీ,ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్ , నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్ దేవత్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం,రాపర్తి శరత్, ముక్తార్, కన్నం ప్రసన్న కృష్ణ మరియు డివిజన్ అధ్యక్షులు శ్రేణులతో, మరియు మీడియా పాత్రికేయులు, ఫోటో గ్రాఫర్లతో కలిసి తిలకించారు. ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీర్లుకెళ్తామని. ఇప్పటికే లోక్ సభలో ప్రతిపక్ష నేత మా రాహుల్ గాంధీ బీజేపీని, ఎన్నికల సంఘాన్ని తూర్పారబడుతున్నరు ఈ విషయ నేపథ్యంలో పార్టీ కేడర్ తోపాటు ప్రజ లకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని టీపీసీసీ సూత్రప్రాయం గా నిర్ణయించింది. త్వరలోనే ఏఐసీసీ నుంచి అందే మార్గదర్శకాల ప్రకారం టి పి సి సి ఆదేశాల మేరకు కార్యాచరణ రూపొందిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ మరియు జిల్లా ముఖ్య నేతలు తెలిజేసినారు. ప్రజెంటేషన్లు.. శిక్షణ తరగతుల బీజేపీ ఓట్ల చోరీకి ఎలా పాల్పడుతోందన్న అంశాన్ని టి పి సి సి అదేశానుసారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ భావిస్తోంది. ఇందుకోసం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఎలాంటి కార్యక్రమాలను రూపొందించాలన్న విషయమై కసరత్తు చేస్తోంది. ప్రజెంటేషన్లకు తోడు కొత్త ఓటర్ల నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టి పి సి సి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలకు శిక్షణ తరగతులు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఓటర్ల నమోదు కార్యక్రమం పూర్తయ్యాక ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తులు చేయడం ద్వారా వెంటనే ఓటరు జాబితాను పరిశీలించే అవకాశం ఉంటుందని భావిస్తోంది. అందుకు అనుగుణం గా కార్యాచరణ చేపట్టనుంది. 'బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందనే విషయం అందరికీ తెలుసు. అయితే ఈ అంశాన్ని ఏ రాజకీయ పార్టీ కూడా సీరియస్ గా తీసుకోలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ దీనిపై కొట్లాడదామని నిర్ణయించుకున్నారు. ఆయనకు మద్దతుగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలు తీసు కోవాల్సి ఉంటుంది. ఖచ్చితంగా బీజేపీ సాగిస్తున్న ఎలక్టోరల్ మోసాలను ప్రజలకు వివరిస్తాం'అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , జిల్లా ముఖ్య నేతలు వెల్లడించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజెంటేషన్ ప్రదర్శన: ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ గారు ఢిల్లీలో ఇచ్చిన ప్రజెంటేషన్ ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ అనువదించి శ్రేణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కమతం రామకృష్ణ, కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య, రజీ, జహీర్,మహమూద్, వసీం, జాని మియా, జాకీర్ హుస్సేన్, కంపాటి వెంకన్న, గౌస్,నారాయణ, శ్రీనివాస్, పర్వత శ్రీనివాస్, చల్లా ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ సహకారం వెలకట్టలేనిది!

## మండల విద్యాధికారి బుచ్చ నాయక్!!





**అక్షర విజేత ,శివంపేట :** జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు ఎంపీపీ ఎస్ ఎదుల్లాపూర్ పాఠశాలకుమరియు ఎంపీపీ ఎస్ గూడూరు ప్రాథమిక పాఠశాలలకు మండల విద్యాధికారి బుచ్చా నాయక్ సమక్షంలో స్పీకర్ అందించడం జరిగింది. ఈ సంధర్భంగా మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ జి.ఎం.ఆర్ ఫౌండేషన్ వారు గత సంవత్సరం నుండి శివంపేట మండలంలో అనేక పాఠశాలల కు, సామగ్రి అందించారు అని ఇక ముందు కూడా ఇలానే ఇతర పాఠశాలల కి కూడా వారి సహకారం ఉండాలని కోరడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండ ముందు ముందు ఇంకా సహకారం అందిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమములో ఆ ఆ పాఠశా లాల ప్రధానోపాధ్యాయులు వంశీ,మాధురి,మరియు ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అరుణ, సురేఖ, రేణుక మాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## నియోజకవర్గంలో ప్రతి పేద వాడికి ఇల్లు నిర్మించి ఇస్తా: ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు




**అక్షర విజేత :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజుల్లా గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, నూతన రేషన్ కార్డులను శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఇవ్వడం జరిగిందన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు కవిత, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొంగల శంకర్, పార్టీ అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో గోపాలకృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు!

## ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండలం కేంద్రంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గల శివయ్య గూడెంలో మాలోత్ లక్ష్మి(తార) అనారోగ్యంతో మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, లచ్చిరెడ్డి గూడెం గ్రామ యువ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, తనవంతు తక్షణ సహాయంగా 5,000 వేల రూపాయలను వారి భర్త మాలోత్ మిత్యా కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలా హనుమంత్, అనురాధ, బల్లెల మహిపాల్ రెడ్డి, బండ ఆంజనేయులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట లో విద్యార్థులకు మోడీ కనుక సైకిళ్ల పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్





**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం చిగురుమామిడి మండలంలోని నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన సీఎస్సార్ నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శక్తి కేంద్ర ఇన్చార్జి,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మండల దళిత మోర్చ అధ్యక్షుడు అయిల పాక సాగర్, బీజేవైఎం మండల కార్యదర్శి గుళ్ళ సాయి కృష్ణ, మాజీ వార్డు మెంబర్ మాడ శ్రీనివాస్ ,గ్రామ కార్యదర్శి సంపత్,బూత్ అధ్యక్షులు ఎన్నం సంతోష్,గుళ్ళ రాజు,గుళ్ళ సంతోష్, నాయకులు గుళ్ళ వెంకటేశం,ఇనుగల సంపత్ రెడ్డి ,పిల్లి రమేశ్,బొల్లి శ్రీకాంత్, ఎర్రోజు సాయికృష్ణ ,బుర్ర సాయికుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్థులు పాఠశాల పాల్గొన్నారు

# పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని ఆలు బాకా కేంద్రంగా రాస్తోరోక

## మండల వ్యాప్తంగా రోడ్లు నిర్మాణం చేయాలి

## ఎస్ఎఫ్ఐ. జిల్లా కార్యదర్శి

## టి.ఎల్. రవి






**అక్షర విజేత. వెంకటాపురం. నూగూరు :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలుబాక కేంద్రంగా రాస్తరోక చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి మాట్లాడుతూ సురవీడు, ఎదిర , అబ్బాయి గూడెం ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఆలుబాక. ప్రభుత్వ పాఠశాలకు చదువుకోవడానికి వస్తుంటారు కానీ పాఠశాల సమయంలో బస్సులు లేక రోజుకు 80 నుంచి 100 రూపాయల వరకు ఖర్చు వస్తుంది పేద విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చదువుకోలేక ఖర్చులు పెట్టి రాలేకపోతున్నారు. పాఠశాల కళాశాలలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దానితోపాటు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేయాలని గత పది రోజుల నుంచి పోరాటాలు చేస్తున్న గాని రోడ్లు వేయాలని నిమ్మకు నేరెత్తినట్లు అధికారులు చూస్తున్నారు. అదేవిధంగా కలిపాక పాఠశాలలో పాఠశాల ప్రారంభమైన కానించి ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేక అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసిన పట్టి పట్టినట్టు చూస్తున్నారని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారం కాకపోతే సమస్యలు పరిష్కారం అయ్యేవరకు భవిష్యత్తులో పోరాటాలు దీక్షలు పెడతామని అన్నారు. సమస్య పరిష్కారం కానీ ఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సోడి అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి నర్సింగరావు, కొరస వంశీ తదితరులు పాల్గొన్నారు

# కాగజ్ నగర్ ఎస్సీ కమ్యూనిటీ భవనానికి అదనపు నిధుల విజ్ఞప్తి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ లో రూ 55 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనానికి సంబంధించిన బిల్ చెల్లింపులు, పెండింగ్ పనుల కోసం రూ 50 లక్షల అదనపు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ దళిత యువజన సంఘం, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ను కోరింది. సోమవారం కాగజ్ నగర్ వచ్చిన రాంచందర్ను కలిసి సంఘం సభ్యులు వినతిపత్రం సమర్పించారు. భవనం పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి చేతుల మీదుగా సోలార్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ



**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పి ఏ సి ఎస్) ఆధ్వర్యంలో చేపడుతున్న 1 మెగా వాట్ సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం భూమిపూజ చేశారు. పిఎం కుసుమ్ పథకంలో భాగంగా మంజూరు చేస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. చొప్పదండి సహకార సంఘం అభివృద్ధిలో దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకుందని, సోలార్ పవర్ ప్లాంట్లతో సహకార సంఘాలు ఆర్థికంగా పటిష్టం కావడంతో పాటు రానున్న రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దంమల్లేశం కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్లు, తహసిల్దార్ నవీన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగరాజు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సందర్శించిన ఖమ్మం జిల్లా కలెక్టర్





**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :** ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో పాటు స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ ఈ భాస్కర్ రెడ్డి , ఈ ఈ నరేందర్ రెడ్డి , ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు ఖమ్మం జిల్లా కి సంబంధించిన బిల్డర్స్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగస్తులకి ఈ గేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషి ని కలెక్టర్ అభినందించడం జరిగింది.త్వరలో మున్నేరురిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగం లో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగం గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ దక్కించుకున్నాక ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసుకొనే గేటెడ్ కమ్యూనిటీ నమూనా బ్రోచర్ ని అందుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో బ్రోచర్ని రూపొందించినందుకు అభినందించారు.

# అల్బెండాజోల్ మాత్రల పంపిణీ





**అక్షర విజేత, ఏర్గట్ల :** జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమ%శీ%లో భాగంగా మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రక్షితారెడ్డి అధ్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని హైస్కూల్ లో ప్రైమరీ స్కూల్లో, ప్రైవేట్ స్కూళ్లలో, అంగన్వాడి కేంద్రాలలోవిద్యార్థులు అందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించడం జరిగింది.ప్రభుత్వ వైద్యులుడాక్టర్ రక్షిత మాట్లాడుతూ ఈరోజు మిస్ అయిన వాళ్ళు సోమవారం 18 తారీఖున కూడా ఈ టాబ్లెట్లు వేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీ ఓ శివ చరణ్ సెక్రటరీ జాకిర్ హుస్సేన్ ఇన్చార్జ్ హెచ్ఎం మునీర్ ,హెల్త్ అసిస్టెంట్ పండరి, ఏఎన్ఎం కల్పన, పాఠశాల సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

# గ్రేస్ సంస్థ సేవలు అభినందనీయం






**అక్షర విజేత ఖమ్మం రూరల్: –** మండలంలోనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐదు వందల మందికి( ఎదులపురం, పెద్దతండ , వరంగల్ క్రాస్ రోడ్, నాయుడుపేట, జలగంనగర్, మామిళ్ళగూడెం) గ్రేస్ సర్వీసు సొసైటీ ద్వారా అందించిన పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు అందించారు. పలువురు ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ జాకబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు మరియు సంస్థ సిబ్బంది జాన్, రెడ్డి, సతీష్ లు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే కు అధికారులు ఉన్న ఫిర్యాదుదారులు లేరు

## సమస్యలపై ప్రతి ఒక్కరూ గ్రీవెన్స్ డే ను ఉపయోగించుకోవాలి

## తాసిల్దార్ బండ కవిత .



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం సోమవారం 11 గంటలకు గ్రీవెన్స్ డే ఏర్పాటు కాగా మండల అధికారులు అన్ని శాఖల నుండి హాజరయ్యారు కానీ ఫిర్యాదుదారులు ఆర్జీ లు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి పెద్ద మండలం ఐన సమస్యలు లేవా ఉంటే అధిక సంఖ్యలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే ను ఎందుకు ఉపయోగించు కోక పోవడం, గ్రీవెన్స్ డే ఏర్పాటుపై అవగాహన లోపం వల్ల పలు గ్రామాలలో తెలియకపోవడం మే దీనిపై వివరణ కోరగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కి ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు. మీడియా మిత్రులు గ్రీవెన్స్ డే పై వార్తలు ద్వారా అందరికీ తెలియపరచాలని ఆమె కోరారు

# బూరుగుపల్లి శివాలయంలో డిసిసి అధ్యక్షుడి ప్రత్యేక పూజలు



**అక్షరవిజేత మామడ:** మండలంలోని బూరుగుపల్లి గ్రామ ప్రాచీన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భం గా సోమవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శివలింగానికి అభిషేకం, అర్చన నిర్వహించారు. భక్తులతో కలసి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు.ఆయన వెంట మాజీ జడ్పిటిసి రాథోడ్ సంతోష్,పూదరి అరవింద్ తదితరులున్నారు.

# జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన ఆత్మ కమిటీ మాజీచైర్మన్ గొర్రె వెంకటరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు. అనంతరం రాష్ట్ర మంత్రి హరీష్ రావు గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం మాజీ చెర్మన్ శివకుమార్ కార్పొరేషన్ ఛైర్మన్ మఠం భిక్ష పతి, శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ ,రెబల్ రాజిరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహ యాదవు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# వైభవంగా కాశీ విశ్వనాథునికి మహా రుద్రాభిషేకం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో, మార్వాడి గల్లీలోని తన నివాసంలో శ్రావణ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని కాశీ విశ్వనాథునికి భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పుణ్య కార్యక్రమంలో పది మంది ప్రముఖ వేద పండితులు పాల్గొని, శాస్త్రోక్తంగా మహాదేవునికి గంగాజలంతో, పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇందూర్ జిల్లా ప్రజల ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, అభివృద్ధి లోక కళ్యాణం కోసం ఈ రుద్రాభిషేకాన్ని గత 50 ఏళ్లనుండి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలు నిర్వహించడం వలన మన సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించడంతో పాటు మనశాంతి, దృఢ సంకల్పం కలుగుతుందన్నారు. మహాదేవుని ఆశీస్సులతో సమాజం శాంతిగా, సుసంపన్నంగా ఉండాలి. ప్రజలకు మంచి జరగాలని మనసారా కోరుకున్నట్లు" తెలిపారు. వేద ఘోషల నడుమ ఎంతో ఆధ్యాత్మికతతో సాగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితేనేఉత్తమ ఫలితాలు వస్తాయి.!

మండలవిద్యాధికారిబుచ్చనాయక్!



**అక్షర విజేత :** కష్టపడి చదివితేనేఉత్తమ ఫలితాలు సాధిస్తారు అని మండల విద్యాధికారి బుచ్చనాయక్ అన్నారు. సోమవారం రోజు పెద్ద గొట్టి ముక్కల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె. శ్రీవల్లి 545 మార్కులు 2000 నగదు బహుమతి, జి. పరమేశ్వరి 524 మార్కులు 1500 నగదు బహుమతి, ఎ అక్షయ 516 మార్కులు 1000 నగదు బహుమతి, జి.భానుశ్రీ 508 మార్కులు, 1000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు శాలువాలతో సన్మానం చేశారు. అలాగే తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సన్మానం చేశారు .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సుంకరి కృష్ణ ,విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా ఎదిగి దేశ స్థాయిలో గ్రామం పేరు నిలబెట్టాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, జిఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్, ఫౌండేషన్ ప్రతినిధులు రవికుమార్ , వంశీ, హరిబాబు , రాజు , దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ( 61) ఫిర్యాదులు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజలనుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కె.శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (61) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 32, ఇతర శాఖలకు 29, మొత్తం 61 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నంబి కిషోర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా అవసరం అన్నారు.విద్యార్థులు నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంచడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిత్రా యాకాంతం గౌడ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాజిద్, సూపర్వైజర్ చారి, ఏఎన్ఎంలు జయమ్మ, మమత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా శివంపేట మండలఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ పబ్బ మహేష్ గుప్తా నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివంపేట్ మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల రాజా రమణ గౌడ్, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పీలు

అదనపు బాధ్యతలు స్వీకరించిన మెప్మా పీడీ సిహెచ్ హనుమంతరెడ్డిని సన్మానిస్తున్న ఆర్పీలు



**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధి వీనూతనంగా పిడి మెప్మా గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డిని సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఆర్ పి యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా సిబ్బంది ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలో ఆర్పీల సమస్యలను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోనె విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు



**అక్షర విజేత, తాండూరు :** జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 20 వార్డులో మాజీ, మున్సిపల్ కౌన్సిలర్ సంగీత ఠాగూర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీనగర్ గల ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా నులిపురుగుల టాబ్లెట్స్ వేయించడం జరిగింది. మాజీ, కౌన్సిలర్ సంగీత ఠాగూర్ మాట్లాడుతూ ప్రభుత్వం హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా 2 సంవత్సరాల పిల్లల నుంచి 19 సంవత్సరాల పిల్లల వరకు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. కలుషిత ఆహారము, ఈగలు వాలిన తినుబండారాలు దుమ్ము, ధూళి పడిన పదార్థాలు తినడం వల్ల, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన ద్వారా, కాళ్ళకు చెప్పులు లేకుండా మరుగుదొడ్డికి వెళ్లడం ద్వారా, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, వంట సరుకులు, శుభ్రమైన నీటితో కడగకపోవడం వలన వ్యాప్తి చెందుతాయి. ఇసుకలో చెప్పులు లేకుండా నడవడం, మురికి నీరుకి దగ్గర్లో ఉండటం, ఇన్ఫెక్షన్ ఉన్న ఆహారం తినడం, అపరిశుభ్ర పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయి. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా వుండుట వల్ల పిల్లలు అందులో ఆడుకొనుట వల్ల అందులోని నులిపురుగులు వాటి లార్వాలు జీర్ణకోశంలోనికి ప్రవేశించడం వలన వ్యాప్తి చెందుతాయి. కావున చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లు పెరిగినప్పుడు వాటిని కత్తిరించుకోవాలి బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. జంక్ ఫుడ్ తినొద్దని, తాజ ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, గుడ్లు, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యము, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారు కాబట్టి ఈ జాగ్రత్తలు విద్యార్థులు అందరూ పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగాదేవి టీచర్ జగదీశ్వరి డాక్టర్ రాజేశ్వరి ఏ ఎస్ ఎం సిస్టర్ శాంతి ఆశ వర్కర్ సుజాత మరి విద్యార్థులు పాల్గొన్నారు

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షీప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయయి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం

టెంటర్ దాఖాలుకు అవకాశం

సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు

టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి

రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి,

వేలం ఫ్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్







**అక్షర విజేత ఖమ్మం రూరల్: –** గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షీఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుద్దీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చుడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు. ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు. సంఘం తరఫున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# రోబోటిక్స్ , ఏఐ లో భారత యువత అంతర్జాతీయ విజయాలు...

లీప్ రోబోట్స్ బృందం 3కు

ప్రతిష్టాత్మక పతకాలు




అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : ఇటీవల జరగిన అంతర్జాతీయ యువత రోబోట్ పోటీ (ఐ వై ఆర్ సి ) 2025 లో భారత యువ రోబోటిక్స్ నిపుణులు ప్రపంచ వేదికపై తమ ప్రతిభను చూపించారనీ లీప్ రోబోట్స్ సీఈవో వ్యవస్థాపకులు సత్యనారాయణ మేకల అన్నారు. 20 దేశాల మధ్య పోటీలో లీప్ రోబోట్స్ బృందం ఒక గ్రాండ్ ప్రైజ్, ఒక స్వర్ణ పతకం, మరియు ఒక రజత పతకం పొందుతూ భారత సాంకేతికతను గర్వంగా నిలిపిందని కొనియాడారు. ఈ ఏడాది ప్రత్యేకంగా ఏ ఐ ఎంటర్ప్రెన్యూర్ ప్రాజెక్టులలో భారత ప్రతిభను గుర్తించి ప్రశంసలు దక్కాయ్ అన్నారు. (సీనియర్ సెగ్మెంట్): ఏ ఎల్ ఆధారిత ఇమేజ్ రీకగ్నిషన్, ఇట్ సెన్సార్లతో మొక్కల ఆరోగ్యాన్ని ఖచ్చితంగా పర్యవేక్షించే స్మార్ట్ ప్లాంట్ కేర్ సిస్టమ్ లో జట్టు సభ్యులు శుబన్ రెగూరి, అక్షయ్ బొనగిరి, వేదాంశ్ రెడ్డి వంతేరు (స్వర్ణ పతకం) తో ప్రతిభ చూపారని తెలిపారు. అదేవిధంగా (సీనియర్ సెగ్మెంట్): విజ్ఞాన మరియు దృష్టి సమస్యలు ఉన్నవారికి సహాయం చేసే ఐ కంపానియన్ రోబోట్, స్వతంత్ర జీవనశైలిని అందిస్తుం దా జట్టు సభ్యులు ఫారిస్ మొహమ్మద్, అవంతిక భాస్కర్, సాత్విక్ ఆనంత్ అయర్ (గ్రాండ్ ప్రైజ్) కైవసం చేసుకున్నారు. (జూనియర్ సెగ్మెంట్) భావోద్వేగాలను గుర్తించి ఆందోళన తగ్గించే, సానుభూతితో సహాయం చేసే సృజనాత్మక ఏ ఐ రోబోట్. జట్టు సభ్యులు: రేయాన్ ఖుల్లర్, రాజ ధర్మ తేజ్ మద్దల, హిరణ్య రెడ్డి గుంటక, అంష్ అసవా, విహాన్ తోట (రజత పతకం) గెలుపొందారని తెలిపారు. “ప్రతి సంవత్సరం మా బృందం భారత యువత ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాలను ప్రపంచ వేదికపై పరిచయం చేస్తోంది. ఈ సారి ఏ ఐ రంగంలో యువత మరింత గట్టి ప్రభావం చూపారని తెలిపారు. ” ఈ విజయాలు భారత యువతకు కొత్త ప్రేరణగా నిలవనున్నాయి.లీప్ రోబోట్స్ ం మీ భవిష్యత్ సాంకేతిక పాఠశాల మరింత సమాచారం కోసం అన్వేషిస్తుందన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు







కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు.

వ్యవసాయ సాగుకు జిల్లా అనుకూలం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ.

వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం.

మంత్రి సీతక్క.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగు తుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్య క్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపుతు న్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపాయలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలం గా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడ గలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# రైతులకు యూరియా అందించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం..

కాంగ్రెస్ ప్రభుత్వంలో సమైక్య రాష్ట్ర పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి...

ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లేక ఇబ్బందులు పడుతున్న రైతులు...

అన్నదాతలకు మద్ధతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం...

బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు...

యూరియా సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టతనివ్వాలని డిమాండ్...



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రైతులకు కనీసం పంటకు నీరు అందించకపోగా ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న యూరియా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటుగా రైతుల అవసరాలకు సరిపడే విధంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగు విస్తీర్ణం, పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉంటుందని సూచిస్తూ... జిల్లాలో ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే యూరియా బస్తాల కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీనికి కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. నాలుగు రోజుల క్రితం ఆయన సొంత గ్రామం రుద్రంగి లో యూరియా కోసం అన్నదాతలు దాదాపు పది గంటల పాటు నిరీక్షణ చేసిన విషయం తెలిసి కూడ ఆయన స్పందించక పోవడం బాధకరమన్నారు. ఈ సమస్య బయటకు రాగానే ఒక విప్ గా యుద్ధప్రాతిపదికన కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి, జిల్లాకు కావాల్సిన యూరియా ఎంత? ఎంత వచ్చింది? ఇంకా ఎంత రావాల్సి ఉంది. అలాగే కొరత ఏర్పడేందుకు కారణాలు ఏమిటీ? లోపాలు ఎక్కడున్నాయి? అనే అంశాలను లోతుగా పరిశీలించి పరిష్కారం కోసం చర్యలు చేపట్టడంలో విప్ తో పాటుగా అధికారులు విఫలమయ్యారని అన్నారు. వారి నిర్లక్ష్యం ఫలితంగానే ఈ సమస్య రోజురోజుకు జటిలం అవుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ లేనంత యూరియా కొరత రాజన్న సిరిసిల్ల జిల్లాలో అందులోనూ కేవలం వేములవాడ నియోజకవర్గంలో మాత్రం తలెత్తినట్లు కనిపిస్తుందన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం చందుర్తి, సనుగుల తదితర సొసైటీల వద్ద సోమవారం పోలీసుల పహార మధ్య యూరియా పంపిణీ చేయడం దీనికి సాక్ష్యమన్నారు. యూరియా కొరతపై ఇటీవల ఇద్దరు రైతులు రుద్రంగిలో వాస్తవాలు మాట్లాడితే.. ఆది శ్రీనివాస్ మీడియా వక్రీకరణ చేసిందంటూ.. తెల్లవారేసరికి స్పందించి సదరు రైతులను పిలిపించి వాయిస్ రికార్డు చేయించి, ఓ రైతుతో సారీ చెప్పించే పరిస్థితిని కాంగ్రెస్ నాయకులు తీసుకొచ్చారని మండిపడ్డారు. మూడు నాలుగు రోజులుగా రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్న ఎందుకు స్పందించడం లేదో ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒకరద్దరు కాదు.. వందలాది మంది రైతులు అందులోనూ మహిళా రైతులు తమ పని విడిచి పెట్టుకొని గంటల తరబడి యూరియా కోసం కేంద్రాల వద్ద బారులు తీరి నిలబడటం అలాగే చెప్పులను క్యూలో పెట్టి నిరీక్షించడం చూస్తే మళ్లీ సమైక్య రాష్ట్రంలోని పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే సాగు నీటికోసం అన్నదాతలను ఆగం చేస్తున్న ప్రభుత్వం అష్టకష్టాలు పడి వేసుకున్న పంటలకు సకాలంలో యూరియా ఇవ్వక రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. రైతుల పట్ల చూపుతున్న వివక్షతను బీఆర్ఎస్ పక్షాన సహించే ప్రశ్నేలేదన్నారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తే, కాంగ్రెస్ మాత్రం రోజురోజుకు అన్నదాతను అన్నిరకాలుగా ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను ఎప్పటిలోపు పరిష్కరిస్తారో యుద్ధ ప్రాతిదికన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ విప్ తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. అలాగే యూరియా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వ తీరుకు నిరసగా నేడు (మంగళవారం) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. రైతుల సమస్యల పట్ల సర్కార్ స్పందించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వానికి బుద్ది చెపుతామన్నారు. రైతుల అక్రోషం, అవేదన కట్టలు తెంచుకోకముందే యూరియా సమస్యను పరిష్కరించాలని, దీనిపై స్పష్టత ఇవ్వడంతో పాటుగా రైతుల అవసరాలకు సరిపడే విధంగా యూరియా ఏ తేదీ లోపు సరఫరా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# కేంద్రం మెడలు వంచి

42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించాలి.

అందుకు ఐఖ్య పోరాటాలే శరణ్యం.

కాంగ్రెస్ ఒంటరి పోరుతో ఒరిగేదేమీ లేదు.

అసెంబ్లీలో తీర్మానం చేసిన రిజర్వేషన్లకు బిజేపీ అడ్డుపడుతోంది.

సామాజిక న్యాయానికి, అసమానతలకు బిజేపీ కారణం.

బిజేపీ కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకునే పరిస్థితి వస్తుంది.

సీపీఐఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు సిపిఎం ఆధ్వర్యంలో సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా సూర్యాపేట:సామాజిక న్యాయం, బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మెడలు వంచి సాధించుకోవాలని సిపిఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని,అందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం సూర్యాపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందన్నారు. ఈ తీర్మానానికి బీజేపీ ఎమ్మెల్యేలు కూడా మద్దతు పలికారని గుర్తు చేశారు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో తన నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉందని గుర్తు చేశారు. కానీ మూడు నెలలు దాటిపోయిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాన్ని చెప్పడం లేదని గుర్తు చేశారు. ఫలితంగా రాష్ట్రపతి ఆమోదం తెలపడం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మానంలో లోటు పాట్లను గుర్తు చేయాల్సిన అవసరం ఉంది తప్ప, బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడాల్సిన అవసరం లేదన్నారు. మతాల మధ్య వైశాల్యాలు సృష్టించి రిజర్వేషన్లు అడ్డుకుంటామంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ముస్లింలకు కూడా బిసి రిజర్వేషన్లలో చోటు కల్పించడం పట్ల బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లుకు అడ్డుపడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రంలతో పాటు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, హర్యానా రాష్ట్రంలోనూ ముస్లిం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలకు రిజర్వేషన్లు అవకాశం కల్పించారన్న సాకుతో బీజేపీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అడ్డుకోవడం హేయమైన చర్యన్నారు. నేటికీ బీసీలు విద్యా, వైద్య రంగాలతో పాటు సామాజికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఈ రిజర్వేషన్ రాజకీయ ప్రయోజనాలకే కాకుండా ఆర్థిక, సామాజిక దృక్పథంతో చూడాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఏకపక్ష పోకడలు సరికాదన్నారు. అన్ని రాజకీయ పక్షాలను ఏకం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు పూనుకుంటుందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే కాకుండా మహిళల హక్కులు కూడా హరించబడతాయని గుర్తు చేశారు. మనువాద సిద్ధాంతం అదే చెబుతుందని చెప్పారు. ఈ తరుణంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైతే బీజేపీ మంత్రులను, ఎంపీలను అడ్డుకునే పరిస్థితి కూడా వస్తుందన్నారు. రోజురోజుకు ప్రభుత్వ రంగ సంస్థల్లో రిజర్వేషన్లు అమలు కావడం లేదన్నారు. ఉద్యోగాల కల్పన నిలిచిపోయిందన్నారు. దేశంలో 10 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. రైల్వే, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగుల కల్పన కనుమరుగయ్యిందన్నారు. ప్రైవేట్ రంగం విస్తరిస్తున్న తరుణంలో ఆ రంగంలో రిజర్వేషన్లు అమలు కావడం లేదన్నారు. ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ప్రభుత్వ ఉద్యోగులకు దూరమవుతిన్నారని తెలిపారు. కార్పొరేట్ అనుకూల విధానాలను మోడీ ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ఈ తరుణంలో బీసీ రిజర్వేషన్లు సధించుకుంటే రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా, ఎస్సీ ,ఎస్టీ, బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. అనంతరం వివిధ డిమాండ్ ల తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కృష్ణయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్,మద్దెల జ్యోతి, నాయకులు షేక్ జహంగీర్,చిన్న పంగ నరసయ్య,సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు మేకన బోయిన సైదమ్మ, చెరుకు సత్యం, కామల్ల లింగయ్య, తీగల లింగయ్య, మానికఎల్లయ్య, పటాన్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగస్టు 13న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఎస్కేయం జిల్లా కన్వీనర్ మండారి డేవిడ్ కుమార్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 13న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద జరిగే నిరసన, ట్రంపు, మోడీదిష్టిబొమ్మ ల దహనాలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) జిల్లా కన్వీనర్ మండారి డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రంపు దూకుడుతో మన దేశంలో తయారు చేసే వస్తువులపై50 సుంకాలు విధించడం, వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవాలని చేస్తున్న ఒత్తిళ్లు దేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ట్రంపు ఒత్తిళ్లకు మోడీ తలొగడం గమ్మెగా ఉండటం వల్ల మన దేశ సౌర బహుమత్వానికే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా నుండి పాల ఉత్పత్తులు, గోధుమలు, సోయాలు దిగుమతి చేసుకుంటే మన రైతులు మన రైతులు ఏం కావాలని ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో పాల ఉత్పత్తిదారులదే కేకమని చెప్పారు. అమెరికా పాలు దిగుమతి చేసుకుంటే మన దేశంలో వ్యవసాయ రంగంతో పాటు పాల సేకరణ పై బతుకుతున్న సన్న చిన్న కారు రైతుల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతాయని వాపోయారు. రష్యా నుండి చమురును దిగుమతి చేసుకోవద్దని చెప్పడానికి ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. కార్పొరేట్లకు మేలు చేసే విధంగా 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తేవడం దుర్మార్గమన్నారు. 10 గంటల పని విధానాన్ని అధికారికంగా అమలు చేయాలని రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తీసుకురావడం దారణమన్నారు. మోడీ నిర్ణయాలను కర్ణాటక, తెలంగాణలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ట్రంప్ ముందు మోడీ బానిసగా మారారని, దేశ ప్రజలను కూడా బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. మోడీ వెంటనే తన నిర్ణయాలను వెంటనే మానుకోకపోతేప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఎం సిపిఐ యు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కునుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు పోలే బోయిన కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# బహిరంగంగా మద్యం తాగడం, డీజే ఉపయోగం పై పోలీస్ ఫోకస్

పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ కె నరసింహ ఐపిఎస్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బహిరంగంగా మద్యం తాగడం పై, డీజే ల వినియోగంపై ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి, ఇబ్బందులు కలుగుతున్నాయి అని ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తున్నారు, ప్రజలకు ఇబ్బంది కలేగా బహిరంగంగా మద్యం తాగినా, డీజే లు ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవు అని ఎస్పి హెచ్చరించారు. వీటిపై పోలీసు నిఘా ఏర్పాటు చేశాము నిభందనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం అన్నారు.

# పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు బురదలోంచి వెళ్లాల్సిందేనా.....?

బురదతో ఇబ్బందులు పడుతున్నాం... అధికారులు చర్యలు తీసుకోవాలి..



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లే దారి బురద నీటితో నిండి ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, గణేష్ మందిర్ దేవాలయానికి వెళ్లే భక్తులు అటువైపు వెళ్ళాలంటే బుదదలో నుంచి నడుచుకుంటూ వెళ్ళాల్సి వస్తుంది. వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షానికి రోడ్డు బురద గుంతగా మారింది. దీంతో విద్యార్థులు, భక్తులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బురద గుంతతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు స్పందించి బురద గుంతను మూసివేసాల చర్యలు తీసుకోవాలన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు రెండు క్వింటాల బియ్యం అందజేసిన

చిలువేరు సమ్మయ్య గౌడ్



**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అమీర్ బాబా దర్గా నందు ముస్లిం సోదర, సోదరిమనులు ఈ నెల ఆగస్టు 16 న జరుపుకునే ఉర్సు ఉత్సవాలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఉర్సు కమిటీ ముస్లిం పెద్దలు అడిగిన వెంటనే స్పందించి వారికి 2 క్వింటాల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ... ఉర్సు ఉత్సవాలకు అడిగిన వెంటనే స్పందించి 2 క్వింటాల బియ్యం అందజేసిన వారికి వారి కుటుంబానికి అల్లా ఆశీర్వాదంతో పాటు వారు చేసే ప్రతి పనిలో ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలోకమిటీ అధ్యక్షులు ఎండి అమీర్ పాషా, నాయబ్ సదర్ షేక్ ఇసుబ్, ఎండి యాకుబ్ పాషా, సభ్యులు ఎండి సైదులు, ఎండి యాకూబ్ పాషా, ఎండి మహమ్మద్,ఎండి అజారుద్దీన్,షేక్ భాషా మియా,షేక్ మహబెల్లి, ముజాఫర్ లు ఎస్కే అన్వర్,షేక్ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా ఈనెల 13 వరకు చివరి అవకాశం

**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో గల రైతు వేదిక లో ఈనెల 13వ తేదీ వరకు రైతులు పాసుబుక్కులు వచ్చి ఉండి రైతు బీమా దరఖాస్తు చేసుకొనని వాళ్ళు ఈనెల 13వ తేదీ వరకు రైతులు మాసాయిపేట రైతు వేదిక కు దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ నామిని ఆధార్ కార్డు జిరాక్సులు తీసుకుని రావాలని మండల వ్యవసాయ అధికారిని రజిత తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరములో గల రైతులు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మండల రైతులను కోరారు.

# జీవన్గీ గ్రామంలో ఎడతెరపి లేకుండా వర్షం....

ఎస్సీ కాలనీ ఇళ్లలోకి చేరిన వరద నీరు



**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలోఎస్సీ కమ్యూనిటీ హాల్ ఆప్రాంతం ఇళ్లలోకిసోమవారం రోజు మధ్యాహ్నం భారీ వర్షం కురవడంతో ఇళ్లలోకి భారీ వరద నీరు రావడంతో అక్కడున్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. పై నుండి వచ్చే వర్షపు నీరు రోడ్డుపై సైడ్ రెన్స్ ఆ వరద నీరుతో మునిగిపోవడం రోడ్డుపై నడవలేక మోకాటి లోతు వర్షపు నీటితో వృద్ధులుచిన్నారులు వీధుల్లో వెళ్లాలంటే నరకప్రాయంగా ఏర్పడింది. భారీ వరద నీరు ఇళ్లలోకి చేరడంతో దీంతో ఇళ్లలోని వస్తువులని తడిసి ముద్దయ్యాయని, అర్ధరాత్రి పూట ఇదే పరిస్థితి ఏర్పడితే ఏంచేయాలో ఆ కాలాన్నివాసులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు డ్రైనేజీలు ఏర్పాటు చేసి వరద నీటి నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు. జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధి కారులతో సమీక్ష..

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

పాల్గొన్న నీటిపారుదల శాఖ అధికారులు...





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, పలు ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కలికోట నుండి కుడి ఎడమ కాల్వల నిర్మాణ పనులు, మల్కాపేట రిజర్వాయర్ ఎడమ కాలువ కోసం భూ సేకరణ, వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రోజెక్టు పనులు, కోనరావుపేట మండల పరిధిలోని లచ్చాపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు, చందుర్తి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి కొచ్చేరువు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులోకి నిటితో నింపే ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించడంతోపాటు, వ్యవసాయ ఉత్పాదకత పెరగడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారుల నుండి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీఈ సుధాకర్ రెడ్డి, ఈఈ సంతు ప్రకాష్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అక్షర విజేత
మంగళవారం- 12-ఆగస్టు- 2025

### ముంపు ప్రాంతాల్లో పర్యటించిన

# ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలా నగర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కాలనీలో నీరు నిలిచిపోయి, ఇళ్లలోకి చేరింది. ఈ సమస్యపై కాలనీవాసులు తమ ఆవేదనను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి,కితెలియజేశారు.ప్రాంత పరిస్థితులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో అర్కల కామేష్ రెడ్డి, మదారి రమేష్, అనిల్ యాదవ్, దీప్లాల్ చౌహాన్, కాలనీవాసులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతుల పడిగాపులు..

రైతులకు ఎరువుల అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం...

రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య...

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తద్వారా రైతులు ఎరుల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని చందుర్తి మరియు సనుగుల సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వచ్చిందని, యూరియా బస్తాల కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టి బారులు తీరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల తీర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎరువులు అన్యాయాన్ని రైతులు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. వేములవాడ నియోజకవర్గం లో రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చొరవ తీసుకోవాలని కోరారు లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించే రైతులకు ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు.

# సూర్యాపేట పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడిన నీటి శుద్ధి కర్మాగారం (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను

మున్సిపల్ కమిషనర్ సిఏచ్. హన్మంత రెడ్డి








**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధిజి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కర్మాగారం పనితీరును కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. మురికి నీరు శుద్ధి చేసే యంత్రాంగం, శుద్ధి దశలు, వాటి సామర్థ్యాన్ని సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. శుద్ధి అనంతరం తాగడానికి లేదా ఇతర అవసరాలకు ఉపయోగించే విధంగా పంపింగ్ సిస్టమ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని కూడా పరిశీలించారు. శుద్ధి ప్రక్రియలో నాణ్యత నియంత్రణ, పర్యావరణానికి హాని కలగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలో మురుగు నీటి శుద్ధి క్రమం తప్పకుండా, సమర్థవంతంగా జరగాలని, ఏ చిన్న నిర్లక్ష్యం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం, ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించడం మున్సిపల్ శాఖ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా హర్ గర్ తీరంగ ర్యాలీ

ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి...




**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ మరియు దూసరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు నాగారంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని, భారత్ మాతా కి జై నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ సైనికుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటూ, వారికి అన్ని విధాలా మద్దతు తెలపడం మన కర్తవ్యం. ప్రతి భారతీయుడిలో దేశభక్తి, ఐక్యతా భావం పెంపొందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి పౌరుడు ఈ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తన ఇంటి పైభాగంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి, అని సూచించారు.మరో ముఖ్య అతిథి, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో నాలుగో స్థానానికి ఎదగడం గర్వకారణం. త్వరలోనే మన దేశం విశ్వగురు స్థానాన్ని సాధిస్తుంది. దీనికి ప్రధాన కారణం ప్రధాని నరేంద్ర మోడీ గారి కృషి, దృఢసంకల్పం. ఈరోజు భారత్ ప్రపంచంలో ముందంజలో నిలిచింది. సైనికుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రతి భారతీయుడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవాలి. దేశ సార్వభౌమత్యాన్ని కాపాడడం మనందరి బాధ్యత," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి , బోగారం మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ మరియు జిల్లా మున్సిపాలిటీ పదాధికారులు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రూ 35 కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు అయ్యాయి









గాలి వెలుతురు సరిగా లేక మరల రోడ్డుపైన కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులు

రెండు మూడు రోజుల్లో కలెక్టర్ కు నివేదిక సమర్పించి వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు

మార్కెటింగ్ మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఆరంభ సూరత్వమే తప్ప ఇంటిగ్రేటెడ్ మార్కెట్ను గత ప్రభుత్వం ఆచరణలోకి తేలేకపోయిందని రూ 35 కోట్లు పెట్టి నిర్మించిన మార్కెట్ గాలి వెలుతురు లేక వెలవెల పోతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించి వాడకంలోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదన్నారు. కెసిఆర్ ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపై పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా తెలిపారు అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మార్కెటింగ్ శాఖ మున్సిపాలిటీకి ఇబ్బందులు ఉన్నాయని వాటిని సరిచేసుకొని తగిన చర్యలు తీసుకొని వాడకల్లోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమే రెండు మూడు రోజుల్లో కలెక్టర్కు నివేదిక సమర్పించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియొద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఈ కిరణ్ తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా కొరతను తీర్చాలి..



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కిసాన్ మోర్చా చందుర్తి మండల అధ్యక్షులు చింతకుంట సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎకరానికి ఒక బస్తా అని చెబుతున్న ప్రభుత్వం దానికి సరిపడా యూరియా కూడా సరఫరా చేయడం లేదని మండిపడ్డారు. మాటి మాటికీ కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక యూరియా బస్తాకు 2100 సబ్సిడీ ఇస్తుందని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూరియా ను తక్షణమే సరఫరా చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు.

# ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా....

పాత పెంకుటిల్లు కూల్చివేయాలని అధికారులకు విన్నపం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పెద్ద దడ్గి గ్రామంలో పెంకుటిల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. వర్షానికి సగం కూలి ఆ వైపునే పడిందని పక్కన ఉన్న ఇంటి వైపు పడితే ప్రమాదం జరిగేదని తెలిపారు. పక్కన ఉన్న ఇంటి వారు వర్షాకాలం కావడంతో వర్షానికి ఇల్లు నాని ఎప్పుడు కూలిపోతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇంట్లో చిన్న చిన్న పిల్లలు ఉన్నారని ఎప్పటికీ ఆ ఇంటి వైపు వెళ్లి ఆడుతారని పేర్కొన్నారు. దీనికి తోడు పాములు కూడా ఎక్కువగా సంచరిస్తున్నాయని తెలిపారు. ఏ ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి ఇంటిని పూర్తిగా కూల్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# క్యాద్గిరా గ్రామంలో ఘటన

ఇల్లు పై కప్పు కూలి ఎద్దు మృతి





**అక్షర విజేత, తాండూరు :** ఎడతెరిపి లేకుండా మూడు రోజుల నుంచి భారీ వర్షానికి ఇల్లు పైకప్పు కూలి కాడే ఎద్దు మృతి చెందిన సంఘటన గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామానికి చెందిన రైతుమహమ్మద్ తనఇంట్లోని కాడెద్దును కట్టేసి ఉంచాడు ఆదివారం రోజు భారీ వర్షం కురిసింది ఈ భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలిపోవడంతో ఒకేసారి ఎద్దుపై పడటంతో ఊపిరాడక శిథిలాలకింద నలిగిపోయిఎద్దు మృత్యువాత పడింది, మృతి చెందిన ఎద్దు విలువ రూపాయలు 60 వేల వరకు ఉండవచ్చని తెలిపారు. నాకు రెండు కాడెద్దులు ఉన్నాయి వ్యవసాయం చేసుకొని జీవనం గడిపేది ఇప్పుడు భారీ వర్షానికి ఇల్లు కూలి కాడెఎద్దు మృతి చెందడంతో నాకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది నేను వ్యవసాయం చేసుకోవాలంటే నాకు ఇంకొక కాడే ఎద్దు కావాలి కాబట్టి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు మహమ్మద్ కోరుతున్నారు.

# ఎస్ఎన్డిపి పనులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథుల నగర్ లో నిలిచిపోయిన ఎస్ఎండిపీ పనులను అధికారులతో కలిసి పరిశీలించిరు,మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మునిసిపాలిటీ, తుక్కుగూడ మున్సిపాలిటీల నాలాలకు శాశ్వత పరిష్కారం చెయ్యాలని గత ప్రభుత్వంలో 150 కోట్ల నిధులను మంజూరు చేయించి దాదాపు 80% పనులను పూర్తి చేయించి నాలాల పరిసర ప్రాంత ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలిగించిన, ఎమ్మెల్యే కొత్త ప్రభుత్వం కాంగ్రెస్" కొలువు తీరిన వెనువెంటనే గత ప్రభుత్వంలో సబితా ఇంద్రారెడ్డి, మంజూరు చేయించిన నిధులను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేసింది...గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులను రద్దు చెయ్యడంతో నిలిచిపోయిన 20% శాతం పనులు, పనులు నిలిచిపోవడంతో ఇబ్బంది పడుతున్న నాలాల పరిసర ప్రాంత ప్రజలు. నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలనంటే రద్దుచేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విడుదల చెయ్యాలని, అలాగే రెండో విడత పనులను వెంటనే ప్రాంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముంపు ప్రాంత ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు..

# మెప్మా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పీలు

అదనపు బాధ్యతలు స్వీకరించిన మెప్మా పీడీ సిహెచ్ హనుమంతరెడ్డిని సన్మానిస్తున్న ఆర్పీలు



**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధి నూతనంగా పిడి మెప్మా గా అదనపు బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డిని సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఆర్ పి యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా సిబ్బంది ఆర్పీలతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలో ఆర్పీల సమస్యలను పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారురాలు కట్ట రాజేశ్వరి, కార్యదర్శి కోలమంగా, కోశాధికారి మంత్రాల పద్మ, ఉపాధ్యక్షురాలు గోనె విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ నైపుణ్యాల శిక్షణ



**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో,మ్యాజిక్ బస్ వి ఇండియా ఫౌండేషన్ తో,ఒప్పంద అవగాహన పత్రం(ఎం.ఓ.యు) తీసుకుంది.ఈ ఎం.ఓ.యూ.ను మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి రంజిత్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం,కళాశాల ప్లేస్మెంట్ సెల్ అధికారి డాక్టర్.సి.హెచ్.శోభారాణికి అందజేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ,తదనంతరం ప్రాంగణ నైపుణ్యాలు చేపట్టడం జరుగుతుంది అని తెలియజేశారు.ప్లేస్మెంట్ సెల్ అధికారి డాక్టర్ సి.హెచ్.శోభారాణి మాట్లాడుతూ ఎం.బి.ఐ.ఎఫ్.(ఎంఓయు) సంతకం చేయడం వలన విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందుతాయి మరియు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియానా,డాక్టర్.జె ఉమారాణి,ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, మ్యాజిక్ బస్ ప్రతినిధి పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

ప్రజావాణికి 114 దరఖాస్తులు...





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, గృహ నిర్మాణ శాఖకు 26, డీఆర్డీఏ 20, ఉపాధి కల్పన శాఖకు 7, పంచాయితీ, సంక్షేమ శాఖలకు 5 చొప్పున, పౌర సరఫరాల శాఖకు 4, సెస్ కు 3, ఎస్డీసీ, మున్సిపల్ కమీషనర్ సిరిసిల్ల కు 2 చొప్పున, వ్యవసాయ, వైద్యారోగ్య, విద్యా శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో ఘనంగా బోనాల పండుగ..

మున్సిపాలిటీ ఎస్సై శ్రీనివాస్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవాలయంతో పాటు తిరుమలనగర్ లో గల ఖేదిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు అనంతల యాదగిరి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు, పూజారులు ఘనస్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద దిగి సందడి చేశారు

# బాబోయ్ మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..ఎంతకు చేరాయంటే

ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే గత నాలుగు రోజులుగా వరుసగా ఈ ధరలు తగ్గుతుండటం విశేషం. ఈ నేపథ్యంలో నేడు (జూన్ 28న) దేశ రాజధాని ఢిల్లీలో ఉదయం 6.25 నిమిషాల నాటికి 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.270 తగ్గి రూ.71,870కి చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.65,890కి చేరింది. ఈ క్రమంలోనే హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 71,720గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.65,740గా ఉంది. అయితే వెండి ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేకుండా ఉంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న గోల్డ్, సిల్వర్ రేట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బంగారం ధర (24 క్యారెట్లు, 10 గ్రాములకు), హైదరాబాద్‌లో రూ. 71,720, విజయవాడలో రూ. 71,720, ఢిల్లీలో రూ. 71,870,,చెన్నైలో రూ. 72,270, ముంబైలో రూ. 71,720, కోల్‌కతాలో రూ. 71,720, వడోదరలో రూ. 71,770,,బెంగళూరులో రూ. 71,720, కేరళలో రూ. 71,720



### వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే...

దేశంలో నేడు వెండి ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేకుండా ఉంది. దీంతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ. 89,900 కాగా, హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి రేటు రూ. 94,400గా ఉంది. ఇక ముంబైలో కిలో వెండి ధర రూ. 89,900, చైన్నైలో కిలో వెండి ధర రూ. 94,400, కోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 89,900, కేరళలో కిలో వెండి ధర రూ. 94,400, బెంగళూరులో కిలో వెండి ధర రూ. 89,400, వడోదరలో కిలో వెండి రేటు రూ. 89,900గా ఉంది. ఈ బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడూ మారుతూ ఉంటాయి. ఈ సమాచారం సూచికగా మాత్రమే ఉంటుందని గమనించగలరు.

## పరగడుపున ఒక స్పూన్ తింటే చాలు...!
# ఎముకలకు బలం వచ్చినట్లే...





తెల్ల నువ్వులలో ఎన్నో పోషకాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వంటల్లో కాకుండా.. మామూలుగా నువ్వుల ఉండలు, నువ్వుల పోడి ఇలా చాలా రకాలుగా వీటిని ఉపయోగిస్తుంటాం. ప్రతి రోజు ఒక స్పూన్ నువ్వులను రాత్రి సమయంలో నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం నానిన నువ్వులను తింటూ ఆ నీటిని తాగాలి. ఈ విధంగా ప్రతి రోజు చేస్తూ ఉంటే ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో చాలా చిన్న వయస్సులోనే మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, రక్తహీనత వంటి సమస్యలు వస్తున్నాయి. సమస్యలు రావటం అయితే చాలా తొందరగా వచ్చేస్తున్నాయి. ఆ సమస్యలను తగ్గించుకోవటానికి ఆహారంలో మార్పులు చేసుకోవాలి. నువ్వులలో ఉండే జింక్, ఫాస్పరస్, కాల్షియం, ఐరన్ వంటివి శరీరంలో కాల్షియం లోపం మరియు ఐరన్ లోపం లేకుండా చేస్తాయి. ఎముకలను బలంగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అంతేకాకుండా వయస్సు పెరిగే కొద్ది వచ్చే ఎముకలకు సంబందించిన సమస్యలు ఏమి లేకుండా చేస్తుంది. నువ్వులలో బాదం కన్నా 6 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. తెల్ల నువ్వుల నుండి నూనెను తీయగా మిగిలిన పిప్పిని తెలగపిండి పేరుతో అమ్ముతారు. దీంతో కూర వండుకుని తింటారు. ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండే ఈ కూర చాలా బలవర్ధకమైనది. నువ్వుల గింజలలో ఉండే ఖనిజాలు రక్తప్రవాహంలో చేరే అధిక ఉప్పు వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. దాంతో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. పై పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

# నిజంగానే ఆకాశానికి నిచ్చెన..!

ఆకాశానికి నిచ్చెన వేయటం అనే మాటను మనం చాలా సార్లు యాథాలాపంగా వాడుతూంటాం. ఇప్పుడు జపాన్ దేశం అదే అంశంపై దృష్టి పెట్టింది. అంతరిక్షానికి ఎలివేటర్ నిర్మించే సన్నాహాల్లో ఉంది. అదీ అక్షరాలా వంద బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో. ఈ ఎలివేటర్ ఎలా నిర్మిస్తారు? అసలు అది ఆచరణ సాధ్యమేనా అన్న అనుమానం మీకక్కరలేదు. ఎయిరో స్పేస్ అన్వేషణలో జపాన్ అగ్రగామిగా ఉంది. అలాగే రోబొటిక్స్, బయోమెడికల్ రీసెర్చి, నేచురల్ సైన్స్ విభాగంలో గ్లోబల్ లీడర్‌గా వ్యవహరిస్తోంది. ఆ దేశానికి చెందిన ఒబాయషీ కార్పొరేషన్ అనే నిర్మాణ సంస్థ ఎలివేటర్ నిర్మాణ బాధ్యతను స్వీకరించింది. దానివల్ల ఒనగూడే ప్రయోజనాలను ఆ సంస్థ ప్రకటించింది. 'భూవాతావరణం నుంచి రికార్డు వేగంతో మనుషులను అంతరిక్షంలోకి పంపవచ్చు. అంగారక గ్రహం మీదకు వెళ్లటానికి ఇప్పటి మాదిరిగా ఆరు నుంచి ఎనిమిది నెలల సమయం అక్కరలేదు. కేవలం 40 రోజుల్లోనే అక్కడకు చేరగలుగుతామని సంస్థ చెబుతోంది. ఇంత పెద్ద భారీ నిర్మాణం చేపట్టటానికి తగినంత స్టీల్ అందుబాటులో లేదు. పైగా వాతావరణంలో ఒత్తిళ్లను తట్టుకోగలిగినంత దృఢత్వం ఉన్న మెటీరియల్ అవసరం అవుతుంది. అందుకే ఒబాయాషీ కార్పొరేషన్ 'కార్బన్ నానో ట్యూబ్' లను ఎంచుకుంది. అవి చుట్టచుట్టిన గ్రాఫైట్ లేయర్లు. స్టీలు కంటే గ్రాఫైట్ లేయర్లు తక్కువ బరువు ఉంటాయి. అవి విరిగిపోయే అవకాశాలు తక్కువ. కార్బన్ నానో ట్యూబ్‌ల వ్యాసం మీటరులో బిలియన్ వంతు ఉంటుంది. ఇంత వరకూ ఎవరూ కూడా రెండడుగుల కంటే పెద్ద నానో ట్యూబ్‌ను రూపొందించలేదు. ఇప్పుడు నానో ట్యూబ్‌ల ఆధారంగానే ఎలివేటర్ నిర్మాణానికి ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. ఎలివేటర్‌లో నానో ట్యూబ్ 60 వేల మైళ్ల పొడవున ఉంటుంది. వీల్ లిఫ్ట్‌ల ద్వారా అది మనుషులను, సామగ్రిని రవాణా చేయగలుగుతుంది. వాటిని 'క్లైంబర్స్'గా పిలుస్తారు. భూమి నుంచి 22 వేల మైళ్ల ఎత్తులో స్పేస్ షిప్‌కు కార్బో నానో ట్యూబ్‌ను అమరుస్తారు. థ్రస్టర్ దాని కొసకు జోడించబడుతుంది. అదే సమయంలో స్పేస్ షిప్ భూమికి దూరంగా జరుగుతుంది. సంస్థ వేస్తున్న అంచనాల ప్రకారం ఎనిమిది నెలల తర్వాత కార్బన్ నానోట్యూబ్ భూమి ఉపరితలానికి చేరుతుంది. అదే సమయంలో స్పేస్ షిప్ తన తుది గమ్యం 60 వేల మైళ్లకు చేరుకుంటుంది. అది ట్యూబ్‌కి కౌంటర్ వైట్‌గా ఉపయోగపడుతుంది. ఈ ట్యూబ్ ద్వారా పైకి వెళ్లి కేబుళ్లతో బలోపేతం చేస్తారు. ఇందుకోసం ముందుగా 'లో ఎర్త్ ఆర్బిట్' (ఎల్ఈఓ)లో స్పేస్ షిప్ నిర్మిస్తారు. ఇందుకోసం రాకెట్ల ద్వారా నిర్మాణ సామగ్రి పంపుతారు. అక్కడ నుంచి స్పేస్ షిప్ ఎలక్ట్రికల్ ప్రొపల్షన్లను ఉపయోగించుకుని కదులుతుంది. జియో స్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జీఈఓ)కు చేరే వరకూ అది కొనసాగుతుంది. భూమి మీద ఎర్త్ పోర్టును రెండు భాగాలుగా నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఒకటి ఈక్వేటర్ దగ్గర, మరొకటి సముద్రం దగ్గర. ఈ రెండూ సముద్రం దిగువన టన్నెల్‌తో అనుసంధానమయి ఉంటాయి. ఎర్త్ పోర్ట్ నుంచి పైకి పాకేవాళ్లు సుమారు గంటకు 93 మైళ్ల వేగంతో కార్బో నానో ట్యూబ్ అధిరోహిస్తారు. వాళ్లు ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌ని రెండున్నర గంటల్లో చేరతారని సంస్థ ప్రకటించింది. జపాన్ సంస్థ చెబుతున్న దాని ప్రకారం, ఇప్పుడు అంతరిక్షంలో ప్రయోగాలకు పెడుతున్న ఖర్చులతో పోలిస్తే, దీనివల్ల తక్కువ ఖర్చవుతుంది. అలాగే ఇందులో ఇంధన వినియోగం లేదు. ఇదంతా సౌరశక్తి ఆధారంగా సాగుతుంది. భారీగా సోలార్ ప్యానళ్లతో జియో స్టేషన్ నిర్మిస్తారు.



మానవుల పరంగా కానీ, వాతావారణ పరంగా కానీ ఎలివేటర్లకు ఉండే ముప్పుల గురించి సంస్థ ఇంకా అధ్యయనం చేపట్టలేదు. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ప్రాజెక్టు వచ్చే ఏడాది అంటే 2025లో ప్రారంభం కావాలి. ప్రస్తుతం ఆర్ అండ్ బీ పైనా, పార్ట్‌నర్‌షిప్ బిల్డింగ్, ప్రమోషన్లపైనా దృష్టి పెట్టారు. ఇందుకు మరికొంత జాప్యమయ్యే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఒక రోజున మానవాళి ఈ ఎలివేటర్ ద్వారా అంతరిక్షంలోకి అడుగు పెడుతుంది. అందుకు జపాన్‌ను మనం తప్పకుండా అభినందించి తీరాలి.

# ఈ మోడల్స్‌లో వాట్సాప్ సేలు బంద్

**పాత డివైజుల్లో వాట్సాప్ సేవలు నిలిపేస్తామంటూ సంస్థ ప్రకటన**
**సేవలు నిలిచిపోతున్న ఫోన్ల జాబితాను విడుదల చేసిన కెనాల్ టెక్**
**కొత్త డివైజ్‌లకు అప్‌గ్రేడ్ కావాలని వినియోగదారులకు వాట్సాప్ సూచన**

ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్, భద్రతా కారణాల రీత్యా తన సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు తాజాపరుస్తూ అప్‌డేట్స్ విడుదల చేస్తుంటుంది. ఈ క్రమంలో కొన్ని పాత ఫోన్ మోడళ్లకు సేవలు నిలిపివేస్తూ ఉంటుంది. ఈ క్రమంలో మరిన్ని స్మార్ట్ ఫోన్ మోడళ్లల్లో వాట్సాప్ సేవలు నిలిపివేస్తున్నట్టు సంస్థ తాజాగా ప్రకటించింది. రాబోయే రోజుల్లో మరిన్ని మోడళల్లో సేవలు నిలిచిపోతాయని హెచ్చరించింది. వాట్సాప్ సేవలు నిలిచిపోయిన ఫోన్ల జాబితాను కెనాల్‌టెక్ సంస్థ తాజాగా విడుదల చేసింది. ప్రముఖ బ్రాండ్లకు చెందిన 35 రకాల మోడళ్లు ఈ లిస్టులో ఉన్నాయి.



**శాంసంగ్:** గాలక్సీ ఏస్ ప్లస్, గాలక్సీ కోర్, గాలక్సీ ఎక్స్‌ప్రెస్ 2, గాలక్సీ గ్రాండ్, గాలక్సీ నోట్ 3, గాలక్సీ ఎస్ 3 మినీ, గాలక్సీ ఎస్ 4 యాక్టివ్, గాలక్సీ ఎస్ 4 మినీ, గాలక్సీ ఎస్ 4 జూమ్.

**మొటొరోలా:** మోటో జీ, మోటో ఎక్స్.

**యాపిల్:** ఐఫోన్ 5, ఐఫోన్ 6, ఐఫోన్ 6 ఎస్, ఐఫోన్ 6 ఎస్ ప్లస్, ఐఫోన్ ఎస్ఈ

**హువావే:** ఎసెండ్ పీ6 ఎస్, ఎసెండ్ జీ525, హువావే సీ199, హువావే జీఎక్స్1ఎస్, హువావే వై625.


**లెనోవా:** లెనోవా 46600, లెనోవా ఏ858టీ, లెనోవా పీ70, లెనోవా ఎస్890

**సోనీ:** ఎక్స్‌పీరియా జీ1, ఎక్స్‌పీరియా ఈ3

**ఎల్‌జీ:** ఆప్టిమస్ 4ఎక్స్ హెచ్‌డీ, ఆప్టిమస్ జీ, ఆప్టిమస్ జీ ప్రో, ఆప్టిమస్ ఎల్7

పైన పేర్కొన్న ఫోన్లలో వాట్సాప్ సేవలు రానున్న రోజుల్లో నిలిచిపోతాయని వాట్సాప్ పేర్కొంది. కొత్త డివైజ్‌లకు అప్‌గ్రేడ్ కావాలని సూచించింది. సపోర్టు లేని డివైజులతో భద్రతా సంబంధిత సమస్యలు ఎదురవుతాయని పేర్కొంది.

# ఒక్క గ్లాస్ జ్యూస్.. కిడ్నీలో రాళ్లన్నీ మటుమాయం



మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే.. శరీరంలో అన్ని అవయవాలు.. సక్రమంగా పనిచేయాలి. అప్పుడే మనిషి పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడు.. శరీర అవయవాలలో ప్రధానంగా చెప్పుకునే గుండె, లివర్ తో.. పాటు శరీరంలోని అన్ని భాగాలు కూడా బాగా పనిచేయాలి. వీటిల్లో ఏ ఒక్కటి.. పనితీరులో లోపం ఉన్నా...మనిషి చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యమైన శరీర అవయవాలలో కిడ్నీ కూడా ఒకటి.. ఎందుకంటే రక్తంలో చేరుకున్న వ్యర్థ పదార్థాలన్నిటిని.. ఎప్పటికప్పుడు వడబోసి శుభ్రం చేసేది ఈ కిడ్నీలే. ఇవి విరామం లేకుండా పని చేస్తూ రక్తాన్ని శుభ్రంగా ఉంచేలా చేస్తాయి. ప్రతిరోజు 200 లీటర్ల.. రక్తాన్ని సైతం ఫిల్టర్ చేయగలవు. ఇలాంటి కిడ్నీలో ఏదైనా సమస్య ఏర్పడితే చాలు. ఈ ప్రాసెస్ మొత్తం దెబ్బతింటుంది.. దీని ఫలితంగా మలినాలు పేరుకుపోయి.. చాలా ఇబ్బందులకు గురి అవ్వాల్సి ఉంటుంది. అందుకే కిడ్నీ సమస్యలతో.. ఇబ్బంది పడే వారికి.. ఒక దివ్య ఔషధం పాలకూర. శరీరంలో వివిధ వ్యాధులను.. సైతం నయం చేయడానికి వీటిని మనం ఆహారంగా తీసుకోవచ్చు. ఆయుర్వేదంలో కూడా ఈ పాలకూరకు.. విశిష్టమైన స్థానం ఉన్నది. ఈ పాలకూర కేవలం కిడ్నీలు.. ఆరోగ్యంగా ఉంచడానికి మాత్రమే కాకుండా మన శరీరానికి కూడా చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా కంటి సమస్యలతో ఇబ్బందులు పడేవారు.. దగ్గు, ఫైల్స్, దురద, మూత్రంలో రాళ్లు ఇతరత్రా వ్యాధుల నివారణకు కూడా పాలకూర దివ్య ఔషధంలా పనిచేస్తుంది. నీటి పాలకూర కూడా అమృతం వంటిదని చెప్పవచ్చు. ఇందులో విటమిన్..%ూ,దీ,జ%, తోపాటు క్యాల్షియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్స్ , ఫైబర్ ఇతరత్రా వంటి పోషకాలు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు తీవ్రమైన వ్యాధుల.. నుండి బయటపడేలా చేస్తాయి. కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ఈ పాలకూర ఆకుని.. మించి మరే ప్రయత్నం చేసినా కూడా వృధానే అంటూ ఆరోగ్య నిపుణులు సైతం తెలియజేస్తున్నారు.

### ఎలా తినాలి అంటే....?

ఈ ఆకుకూరను వేయించి తిన్నా.. లేకపోతే రసం చేసి తాగినా కూడా కిడ్నీ సమస్యలను.. దూరం చేసుకోవచ్చు. ఆకుకూరలు ఎలా తిన్నా సరే కిడ్నీ రోగాలను నయం చేయడమే కాకుండా ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఉండేలా శరీరాన్ని కాపాడుతుంది. అందుకే వారంలో ఒకసారి కుదిరితే.. వారానికి మూడుసార్లు అయినా పాలకూర తినమని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. ఇక ఇలాంటి పాలకూరతో ఎటువంటి కిడ్నీ సంబంధిత సమస్యలనైనా చెక్ పెట్టవచ్చు..

# జియో యూజర్లకు బిగ్ షాక్..




టెలికాం దిగ్గజ కంపెనీ రిలయన్స్ జియో గురువారం కీలక ప్రకటన చేసింది. టారిఫ్ ప్లాన్స్‌పై 25 శాతం ధరలను పెంచినట్లు పేర్కొంది. గత రెండేళ్లలో ప్రీ పెయిడ్ ప్లాన్స్ ధరను పెంచడం ఇదే మొదటిసారి. ప్రస్తుతం 28 రోజుల వాలిడిటీతో బేస్ ప్లాన్ 21.9 శాతం పెరిగి రూ.189గా ఉంది. ఇతర ప్లాన్స్ 12 నుంచి 25 శాతం వరకు పెరిగాయి. రోజుకి 1.5 జీబీ డేటా ప్లాన్ 25 శాతం పెరిగి రూ.239 అయ్యింది. ఇక వార్షిక ప్లాన్.. 20 శాతం పెరిగి ప్రస్తుతం రూ.3599గా ఉంది. ఈ కొత్త ప్లాన్లు జులై 3 నుంచి అందుబాటులో ఉండనున్నాయి.

# విమానం ఎక్కేయండి.. రూ. 883 లకే!!

హైదరాబాద్: విమానయాన సంస్థ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తాజాగా స్ప్లాష్ సేల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం తమ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఎక్స్‌ప్రెస్ లైట్ కింద బుక్ చేసుకుంటే ఛార్జీలు రూ. 883 నుంచి ప్రారంభమవుతాయని సంస్థ తెలిపింది. అలాగే ఇతర మాధ్యమాల ద్వారా ఎక్స్‌ప్రెస్ వేల్యూ కింద బుక్ చేసుకుంటే రూ. 1,096 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొంది.



సెప్టెంబర్ 30 వరకు చేసే ప్రయాణాల కోసం జూన్ 28 వరకు చేసుకునే బుకింగ్స్‌కి ఇవి వర్తిస్తాయని సంస్థ వివరించింది. దీనితో పాటు airindiaex-press.com లో బుక్ చేసుకునే వినియోగదారులు ఇటీవల లాంచ్ చేసిన జీరో చెక్-ఇన్ బ్యాగేజ్ ఎక్స్ ప్రెస్ లైట్ కు ప్రత్యేక డిస్కౌంట్లతో ఎక్స్ క్లూజివ్ యాక్సెస్ పొందవచ్చు. ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలు అదనంగా 3 కిలోల క్యాబిన్ బ్యాగేజీని ఎటువంటి రుసుము లేకుండా ముందస్తుగా బుక్ చేసుకునే అవకాశాన్ని అందిస్తాయి. అలాగే దేశీయ విమానాలలో 15 కిలోలకు రూ .1000, అంతర్జాతీయ విమానాలలో 20 కిలోలకు రూ .1300 చొప్పున చెక్-ఇన్ బ్యాగేజీ కోసం డిస్కౌంట్ ఫీజును అందిస్తుంది.

## వర్షాకాలంలో పెరుగు తినేవారికి అలెర్ట్
# ఈ నిజాలు తెలుసుకోకుంటే నష్టపోతారు..!

వర్షాకాలంలో వాతావరణంలో చాలా మార్పులు ఉంటాయి. చల్లని వాతావరణంలో కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఇస్తుంటాయి. వేసవిలో ఎంతో ఇష్టంగా తీసుకునే మజ్జిగ, నీటి శాతం ఎక్కువ ఉన్న పండ్లు, జ్యూసులు వర్షాకాలంలో తీసుకోవాలంటే కాస్త సంకోచిస్తుంటారు. ఇలా దూరం పెట్టే ఆహారాలలో పెరుగు కూడా ఒకటి. వర్షాకాలంలో పెరుగు తినడం మంచిది కాదని కొందరు, పెరుగు తింటే ఏమీ కాదని మరికొందరు వాదిస్తుంటారు. ఇంకొందరు పెరుగు తిన్న తరువాత దుష్ప్రభావాలు ఎదుర్కొంటూ ఉంటారు. పెరుగు గురించి పూర్తి నిజానిజాలు తెలుసుకుంటే..



### ఎక్కువసేపు కూర్చుని పనిచేస్తే ఏం జరుగుతుందంటే..!

పెరుగులో కేలరీలు, ప్రొటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, చక్కెరలు, కాల్షియం, ఫాస్పరస్, రైబోఫ్లేవిన్, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే దీనిని నియమిత పరిమాణంలో సరైన మార్గంలో తీసుకోవాలి. పెరుగు తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఎముకలు, దంతాలు బలోపేతం అవుతాయి. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది.

పెరుగును ఉదయం లేదా మధ్యాహ్న భోజనంలో తినాలని వైద్యులు చెబుతున్నారు. రాత్రి సమయంలో పెరుగు తినకూడదు. అయితే ఆయుర్వేదం మాత్రం వర్షాకాలంలో పెరుగు తినవద్దనే చెబుతోంది. వర్షాకాలంలో శరీరంలో వాతం పెరుగుతుంది. దీని వల్ల పిత్తం పేరుకుపోతుంది. వీటి వల్ల అనేక రకాల కడుపుకు సంబంధించిన సమస్యలు వస్తాయి. పెరుగు జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ వర్షాకాలంలో తీసుకోవడం వల్ల శరీరంలో రంధ్రాలు మూసుకుపోతాయి. దీని వల్ల అనేక రకాల శారీరక సమస్యలు వస్తాయి. ఒకవేళ వర్షాకాలంలో పెరుగు తినాల్సి వస్తే ఈ కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలట.

# ఈ ట్రిక్ తెలిస్తే...

**రోజంతా ఏసీ వేసినా కరెంట్ బిల్లు రాదు!!**

ఈ ఏడాది వేసవిలో సాధారణం కంటే వేడి ఎక్కువగా ఉందని, ముఖ్యంగా 12 నుంచి 4 గంటలలోపు ఎవరూ బయటికి వెళ్లవద్దని..అనారోగ్యం, శరీరంలో వేడిగాలులు వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వేసవిలో వర్షాలు కురిసినా వేడి తాకిడి తగ్గకపోవడంతో ఇళ్లలో ఏసీ లేకుండా ఉండలేని స్థితికి చేరుకున్నారు. ఏసీ నడపాలంటే ఎక్కువ కరెంటు కావాలి కాబట్టి రోజంతా ఏసీ నడిచినా కరెంట్ బిల్లు తక్కువగా ఉండాలంటే కొన్ని ట్రిక్కులు తెలిస్తే చాలు...



మీ ఏసీ యొక్క ఎయిర్ ఫిల్టర్ దుమ్ము మరియు ధూళితో మూసుకుపోయి ఉంటే, దానిని శుభ్రం చేయాలి, ఎయిర్ ఫిల్టర్ దుమ్ము మరియు మురికిగా ఉంటే, అది గదిని చల్లబరచడానికి ఎక్కువ సమయం పడుతుంది, తద్వారా విద్యుత్ బిల్లు ఎక్కువగా ఉంటుంది. మీ ఇంటి కిటికీలను స్క్రీన్‌తో కప్పండి. ఇది ఇంటి లోపల వేడి రాకుండా చేస్తుంది. ఏసీ గదిని త్వరగా చల్లబరుస్తుంది మరియు ఎక్కువ విద్యుత్ అవసరం ఉండదు. మీ ఇంటి కిటికీలకు, తలుపులకు పగుళ్లు ఏర్పడితే, ఏసీ గాలి చాలా సేపు ఉంటుంది కాబట్టి ఇది చాలా కరెంట్ బిల్లును పెంచుతుందని నిర్ధారించుకోండి ఇంటి కిటికీలు మరియు తలుపులలో పగుళ్లు లేదా ఖాళీలు లేవని. ఏసీ ఆన్‌లో ఉన్నప్పుడు సీలింగ్ ఫ్యాన్‌ని ఆన్‌లో ఉంచడం వల్ల ఇల్లు సులభంగా చల్లబడుతుంది. మీరు సంవత్సరానికి ఒకసారి మీ %ూజ%ని సరిగ్గా నిర్వహించాలి, ఇది ఏసీ లోని దుమ్ము మరియు ధూళిని తొలగిస్తుంది.

# జెండా పాతేసిన రోహిత్

ఎన్నో ఏళ్ళ కల ఇన్నేళ్ళకు నెరవేరింది. వన్డే ప్రపంచకప్‌ను త్రుటిలో మిస్ అయినా టీ 20 వరల్డ్‌కప్‌ను మాత్రం చేతులతో పొదివి పట్టుకున్నారు. ఇందులో అందరి కంటే డిజర్వ్డ్ ప్లేయర్ కెప్టెన్ రోహిత్ శర్మ. అందుకే మ్యాచ్ గెలిచిన తర్వాత పట్టరాని ఆనందం, ఉద్వేగంతో గ్రౌండ్‌ను ముద్దాడుతూ ఏడ్చాడు రోహిత్. సహచరులను కౌగలింతలో ఎమోషనల్ అయ్యాడు ఇక కప్ అందుకుంటున్నప్పుడు అయితే పట్టరాని సంతోషంతో ఉప్పొంగి పోయాడు. విశ్వవిజేత కిరీటాన్ని సగర్వంగా నెత్తికెత్తుకున్నాడు. కప్‌ను అందకోవడానికి చిన్నపిల్లాడిలా చేష్టలు చేసుకుంటూ వచ్చాడు. రోబోలా, డైనోసార్‌లా నడుచుకుంటూ వచ్చి బీసీసీఐ ప్రెసిడెంట్ చేతి నుంచి కప్పును అందుకున్నాడు.



# భారత్ లో మొదటి సోలార్ కార్ ఇదే..!



పూణేకు చెందిన స్టార్టప్ వేవ్ కమర్షియల్ మొబిలిటీ.. సౌరశక్తితో నడిచే కారును రూపొందించింది. ఈ కారు పేరు వేవే %ఙు%5 సోలార్ కార్. దీని కోసం దేశం మొత్తం ఎదురుచూస్తోంది. ఈ కారు దేశంలోనే తయారు చేయబడిన మొట్టమొదటి సోలార్ కారు. కంపెనీ దీనిని ఆటో ఎక్స్‌పో 2023లో పరిచయం చేసింది. కంపెనీ ప్రత్యేకంగా టాక్సీ లైనప్ కోసం సోలార్ కారును తయారు చేసింది. ఈ కారు 5 సీట్లతో ఉండబోతోంది. సోలార్ కారు కాకుండా.. ఇది ఎలక్ట్రిక్ కారు కూడా. మీరు దీన్ని ఛార్జింగ్ చేసి డ్రైవ్ చేయవచ్చు. దీన్ని ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 330కిమీల వరకు ప్రయాణించవచ్చని కంపెనీ పేర్కొంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com